12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు
విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టీ. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 341 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం బుధవారం 14 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 341 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM WED 14 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



## ఏపీలో స్థానిక ఎన్నికలకు నేడు షెడ్యూల్ విడుదల

- ఏపీలో స్థానిక సమరానికి మోగిన నగారా!
- మూడు దశల్లో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు!
- తొలి విడతలో మున్సిపల్ ఎన్నికలు
- విజయవాడలో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు

- మిగతా 2లో

## ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలిగా 'స్వాతిరెడ్డి' నియామకం

- ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలిగా 'స్వాతిరెడ్డి'
- ఆమె నియామకంపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- గత ఎన్నికల ముందు సోషల్ మీడియాలో వేధింపులు ఎదుర్కొన్న స్వాతిరెడ్డి
- కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచినందుకు టీడీపీ ప్రభుత్వంలో గుర్తింపు

- మిగతా 2లో



## దళపతి విజయ్ రాకతో విజయవాడ దద్దరిల్లింది

- బెజవాడలో విజయవాడ ఉత్సవ్ 2.0 కార్యక్రమం
- ఒకే వేదికపై ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్
- యువత ఉత్సాహాన్ని చూసి పులకించిన చంద్రబాబు
- విజయవాడ ఉత్సవాల వేదికగా గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై కీలక ప్రకటన
- ప్రధాని మోదీ నాయకత్వంలోనే ఐదు నదుల అనుసంధానం సాధ్యమని వెల్లడి
- యువత ఉత్సాహం చూస్తుంటే 2047 నాటికి భారత్ నంబర్ వన్‌గా నిలుస్తుందని ధీమా
- రాష్ట్రాలు వేరైనా దేశాభివృద్ధే తమ లక్ష్యమని చంద్రబాబు స్పష్టీకరణ








### విజయవాడ ఉత్సవ్ 2.0.. వేదికపై మెరిసిన చంద్రబాబు, విజయ్

- విజయవాడ దసరా ఉత్సవాల్లో కలిసి పాల్గొన్న సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్
- వేడుకలకు ముందు ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య కీలక భేటీ
- తెలుగు గంగ, గోదావరి-కావేరి అనుసంధానంపై చర్చించిన నేతలు
- ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం విజయ్
- పున్నమి ఘాట్‌లో ఇద్దరు సీఎంలకు అభిమానులు, ప్రజల నుంచి భారీ స్పందన

## చెన్నైకి తాగునీరు ఇవ్వండి

### చంద్రబాబును కోరిన సీఎం విజయ్

- ఉండవల్లిలో ఏపీ, తమిళనాడు ముఖ్యమంత్రుల సమావేశం
- చెన్నై తాగునీటి అవసరాల కోసం అదనపు జలాలు కోరిన సీఎం విజయ్
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై చర్చించిన చంద్రబాబు
- నీటి లభ్యతను బట్టి సాయం చేస్తామని చంద్రబాబు హామీ
- ఇప్పటికే చెన్నైకి 4.08 టీఎంసీలు విడుదల చేశామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:తమ రాష్ట్ర రాజధాని చెన్నై నగరం ఎదుర్కొంటున్న తీవ్ర తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తెలుగు గంగ ద్వారా అదనపు జలాలను విడుదల చేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయన, మంగళవారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఇరు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల అంశంపైనే

- మిగతా 2లో






## ఆమ్రపాలి క్యాడర్ వివాదం.. హైకోర్టులో తీర్పు రిజర్వ్

- ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి పిటిషన్‌పై హైకోర్టులో తీర్పు రిజర్వ్
- తెలంగాణ క్యాడర్‌కు కేటాయించాలని గతంలో క్యాట్ ఇచ్చిన ఆదేశాలు
- క్యాట్ తీర్పుపై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేసిన ఆమ్రపాలి
- ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. తీర్పుపై సర్వత్రా ఆసక్తి

- మిగతా 2లో



## కేంద్ర మంత్రి పదవికి డాక్టర్ ఎల్. మురుగన్ రాజీనామా

పెన్ పవర్ డెస్క్: సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ జనతా పార్టీ, ప్రతిపక్ష ఇండియా కూటమి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తోన్న వేళ దేశ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేంద్ర సమాచార ప్రసార శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ తన పదవికి రాజీనామా చేశారు.

- మిగతా 2లో

## ఏపీ స్థానిక సమరం: కూటమిలో సీట్ల సర్దుబాటుపై తీవ్ర కసరత్తు..

- ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికల వేళ ఎన్డీయేలో జోరందుకున్న సీట్ల పంపకాల చర్చలు
- ముందుగా జనసేనతో డీల్ ఖరారు చేసి, ఆపై బీజేపీతో చర్చించాలని చంద్రబాబు నిర్ణయం
- తమ త్యాగాలకు గుర్తింపుగా తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరిన పవన్
- మంగళవారం రాత్రి సీఎం నివాసంలో టీడీపీ, జనసేన నేతల తుది భేటీ
- అక్టోబర్ 14న నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండటంతో చర్చల్లో పెరిగిన వే

- మిగతా 2లో

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమిలో సీట్ల పంపకాలపై మంతనాలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. మంగళవారం నాడు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతల మధ్య చర్చలు తారాస్థాయికి చేరాయి. కూటమిలోని భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల సర్దుబాటును సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.





## కేంద్రంపై ఉమ్మడి పోరాటం..

### మోదీ, షా చుట్టూ ఉచ్చు బిగుస్తోంది

- ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం తమ పోరాటం ఆగదని స్పష్టం చేసిన విపక్షాలు
- నిరసన ప్రదేశంగా జంతర్ మంతర్ హోదా రద్దును తీవ్రంగా ఖండన
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- రాహుల్ గాంధీ నాయకత్వంలో ఉద్యమం కొనసాగుతుందని ప్రకటించిన కూటమి నేతలు

- మిగతా 2లో

## ఓటములకు ఓటర్ల జాబితా కారణమా? రాహుల్ గాంధీపై అమిత్ షా ఫైర్

- సీఈసీ రాజీనామా డిమాండ్‌తో నిరసనలు చేస్తున్న రాహుల్‌పై అమిత్ షా విమర్శలు
- గుజరాత్ స్థానిక ఎన్నికల ఓటమికి ఓటర్ల జాబితా సవరణ కారణమా అని ప్రశ్న
- గాంధీనగర్‌లో 41 ఏళ్లుగా కాంగ్రెస్ గెలవలేదని గుర్తుచేసిన హోంమంత్రి
- ప్రధాని మోదీకి ప్రజామద్దతుకు గుజరాత్ విజయమే నిదర్శనమని వ్యాఖ్య

- మిగతా 2లో



## స్టార్‌లింక్‌కు అనుమతులు ఆపండి

### కేంద్రానికి ఆరెస్సెస్ అనుబంధ సంస్థ విజ్ఞప్తి

- స్టార్‌లింక్ బ్రాడ్‌బ్యాండ్ సేవలకు అనుమతులు నిలిపివేయాలని కేంద్రానికి విజ్ఞప్తి
- ఎలాన్ మస్క్ వ్యాఖ్యలు బాధ్యతారహితమన్న స్వదేశీ జాగరణ్ మంచ్
- జాతీయ భద్రత దృష్ట్యా స్టార్‌లింక్‌ను నిరోధించే హక్కు భారత్‌కు ఉందని స్పష్టీకరణ
- విదేశీ కంపెనీకి బదులు దేశీయ సేవలను ప్రోత్సహించాలని సూచన

- మిగతా 2లో




## లడఖ్ పేర్లపై చైనా అక్కసు.. గట్టిగా బుద్ధి చెప్పిన భారత్

- లడఖ్‌లోని 28 ప్రాంతాలకు పేర్లు ఖరారు చేసిన కేంద్రం
- భారత్ చర్యపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన చైనా
- లడఖ్ భారత్‌లో అంతర్భాగమని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ
- చైనా వాదనలతో వాస్తవాలు మారవని భారత్ ఘాటు జవాబు

- మిగతా 2లో






## ఓటములకు ఓటర్ల జాబితా కారణమా? రాహుల్ గాంధీపై అమిత్ షా ఫైర్

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుజరాత్‌లోని గాంధీనగర్ సహా ఇతర ప్రాంతాల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కారణమా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ఇటీవల వచ్చిందేనని, కానీ రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ వరుస పరాజయాలను చవిచూస్తోందని, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇటువంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.మంగళవారం 'ఇండియా' కూటమి నేతలు, విద్యార్థి సంఘాలతో సమావేశమైన అనంతరం రాహుల్ గాంధీ మీడియా సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, సీఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసమే తమ పోరాటమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

రాహుల్ మీడియా సమావేశం ముగిసిన వెంటనే స్పందించిన అమిత్ షా, గుజరాత్ ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. "గుజరాత్ ప్రజల మనోగతాన్ని ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయి. యావత్ దేశం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెనుక కొండలా నిలబడి ఉందన్న విషయాన్ని ఈ విజయం చాటిచెప్పింది. గాంధీనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 44 స్థానాలకు గాను బీజేపీ 38 చోట్ల ఘన విజయం సాధించింది. గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ ఓటు బ్యాంకు 10 శాతం పెరిగింది. రాహుల్ గాంధీకి నేను ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నాను. గాంధీనగర్‌లో గత 41 ఏళ్లుగా కాంగ్రెస్ ఒక్క ఎన్నికలోనూ విజయం సాధించలేదు" అని ఆయన గుర్తుచేశారు."రాహుల్ జీ, ఈ ఫలితాలకు కూడా ఓటర్ల జాబితా సవరణే కారణమని అంటారా? ప్రధాని మోదీకి, బీజేపీకి ఉన్న ప్రజాదరణను మీరు తోసిపుచ్చుతారా? మీరు తీవ్రంగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒకప్పుడు అధికారంలో ఉన్న కీలక ప్రాంతంలో 41 ఏళ్లుగా గెలవలేకపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇటీవల పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది" అని అమిత్ షా ఎత్తి చూపారు.ఢిల్లీలో వివిధ పార్టీల కార్యకర్తలను, జనాలను పోగేసినంత మాత్రాన దేశ ప్రజల నమ్మకాన్ని గెలుచుకోలేరని ఆయన హితవు పలికారు. "దేశ ప్రజల వాస్తవ గొంతుక పొలాల్లో, గ్రామాల్లో, మారుమూల కొండలు, అడవులు, నదీ తీరాల్లో ఉంది. మీకు అక్కడి ప్రజలతో సంబంధాలు తెగిపోయాయి. బీహార్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు వంటి అనేక రాష్ట్రాల్లో ప్రజలు దశాబ్దాలుగా కాంగ్రెస్‌ను తిరస్కరిస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రతికూల రాజకీయాలు మానుకుని ప్రజలతో మమేకం కావాలి" అని ఆయన సూచించారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లోనూ రాహుల్ గాంధీ, ఆయన మిత్రపక్షాలకు బీజేపీ-ఎన్డీయే కూటమి మరో భారీ ఓటమిని రుచి చూపిస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

## చెన్నైకి తాగునీరు ఇవ్వండి

- మొదటి పేజి తరువాయి

చర్చలు జరిగాయి.ముఖ్యమంత్రి విజయ్‌కు, ఆయన వెంట వచ్చిన అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో చెన్నై నగర తాగునీటి అవసరాలను తీర్చడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరింతగా సహకరించాలని సీఎం విజయ్ అభ్యర్థించారు. దీనిపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో కృష్ణా నదిలో జలాల లభ్యత గణనీయంగా తగ్గి, ఏపీలోనే తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అయినప్పటికీ, పొరుగు రాష్ట్ర దాహార్తిని తీర్చాల్సిన బాధ్యత తమపై ఉందని ఆయన స్పష్టం చేశారు.ఇప్పటికే ఒప్పందం ప్రకారం చెన్నై నగరానికి 4.08 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు చంద్రబాబు వివరించారు. భవిష్యత్తులో ప్రాజెక్టులలో నీటి లభ్యత, అవసరాలను బేరీజు వేసుకుని, మరికొంత నీటిని విడుదల చేసే అంశాన్ని కచ్చితంగా పరిశీలిస్తామని ఆయన విజయ్‌కు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కరవు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే గోదావరి-కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టు ఆవశ్యకతను చంద్రబాబు నొక్కి చెప్పారు. ఈ బృహత్తర పథకం రెండు రాష్ట్రాలకే కాకుండా దేశానికే మేలు చేస్తుందని ఆయన వివరించారు. ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో పలు ద్వైపాక్షిక అంశాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి.

## కేంద్రంపై ఉమ్మడి పోరాటం.. మోదీ, షా చుట్టూ ఉచ్చు బిగుస్తోంది

ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వంపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని విపక్షాలు మంగళవారం స్పష్టం చేశాయి. న్యాయవ్యవస్థ వంటి రాజ్యాంగబద్ధ సంస్థలు ఎలాంటి పాత్ర పోషించినా, పోషించకపోయినా తమ ప్రతిఘటన ఆగదని తేల్చిచెప్పాయి. నిరసనల వేదికగా జంతర్ మంతర్‌కు ఉన్న గుర్తింపును రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దీనిపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రకటించాయి.ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీతో పాటు ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీ, సీపీఎం, సీపీఐ, తృణమూల్ కాంగ్రెస్, శివసేన (యూబీటీ) సహా 'ఇండియా' కూటమికి చెందిన పలువురు కీలక నేతలు, విద్యార్థి సంఘాల నాయకులు, పౌర సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసనల అనంతరం, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు రాహుల్ ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "మాకు సుప్రీంకోర్టు, ప్రధాన న్యాయమూర్తి, న్యాయవ్యవస్థపై అపారమైన గౌరవం ఉంది. వారు తమ బాధ్యతను నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాం. ఏ వ్యవస్థ స్పందించినా, స్పందించకపోయినా మా రాజకీయ, ప్రజా ప్రతిఘటన కొనసాగుతుంది, అంతిమంగా విజయం సాధిస్తుంది" అని అన్నారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసి అంత సులభంగా తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. ఓట్ల దొంగతనానికి పాల్పడిన వారిపై చర్యలు తప్పవని పునరుద్ఘాటించారు. "ఈ కుట్రకు ప్రధాన రూపశిల్పి మోదీ కాగా, అమలు చేసిన వ్యక్తులు అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ అని, వారి చుట్టూ ఉచ్చు బిగుస్తోందని వారు గ్రహించాలి. వారందరినీ న్యాయస్థానం ముందు నిలబెడతామని హామీ ఇస్తున్నాం" అని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**జంతర్ మంతర్‌పై పోరాటం**

నిరసన ప్రదేశంగా జంతర్ మంతర్ హోదాను ప్రభుత్వం రద్దు చేయడాన్ని పలువురు నేతలు తీవ్రంగా ఖండించారు. "ప్రభుత్వంలోని భయం ఈ నిర్ణయంలో స్పష్టంగా కనిపిస్తోంది" అని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ విమర్శించారు. జంతర్ మంతర్‌ను తిరిగి దక్కించుకోవడానికి పోరాడతామని సీపీఐ నేత డి. రాజా ప్రకటించారు. రాబోయే రోజుల్లో 'ఇండియా' కూటమి చేపట్టే ప్రతీ కార్యక్రమంలోనూ జంతర్ మంతర్ వైపు మార్చ్ చేసే ప్రయత్నం ఉంటుందని కూటమి వర్గాలు తెలిపాయి.

సీపీఎం పొలిట్‌బ్యూరో సైతం ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించింది. శాంతియుత నిరసన హక్కును బలహీనపరిచేందుకే ప్రభుత్వం ఈ చర్యకు పాల్పడిందని ఆరోపించింది.

ఈ సమావేశంలో పాల్గొన్న ఇతర నేతలు సైతం బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజ్యాంగం ప్రమాదంలో పడటంతోనే ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకమయ్యాయని ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే అన్నారు. 'ఓట్ల దొంగతనం'లో పాలుపంచుకున్న జ్ఞానేశ్ కుమార్, ఇతర అధికారులపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని తృణమూల్ నేత సాగరిక ఘోష్ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఈసీని పదవి నుంచి తప్పించే వరకు ఉద్యమం కొనసాగుతుందని శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ తెలిపారు.

# దళపతి విజయ్ రాకతో విజయవాడ దద్దరిల్లింది

తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ రాకతో విజయవాడ నగరం దద్దరిల్లిపోతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'విజయవాడ ఉత్సవ్ 2.0' సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ్‌తో కలిసి ఆయన వేదికను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు ఉద్విగ్నంగా ప్రసంగించారు. దుర్గమ్మ, భారత్ మాత, తెలుగు తల్లికి జయజయధ్వానాలు పలుకుతూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన, సభకు హాజరైన యువత ఉత్సాహాన్ని చూసి పులకించిపోయారు. "విజయ్ రాకతో మీ ఉత్సాహం చూస్తుంటే విజయవాడ దద్దరిల్లిపోతోంది" అంటూ సభికులను ఉత్తేజపరిచారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక దళపతి విజయ్ మొట్టమొదటిసారిగా మరో రాష్ట్రానికి వచ్చారని, ఆ గడ్డ పవిత్రమైన విజయవాడ కావడం, దుర్గమ్మ తల్లే ఆయన్ను ఇక్కడికి పిలిపించడం సంతోషంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. తమిళనాడును అభివృద్ధి చేయాలనే బలమైన పట్టుదలతో, కేవలం రెండేళ్లలోనే పార్టీ పెట్టి ముఖ్యమంత్రి అయిన వ్యక్తి విజయ్ అని కొనియాడారు. ఆయన పట్టుదల, అంకితభావం ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్గనైజింగ్ కమిటీని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు.ఈ సందర్భంగా చంద్రబాబు జాతీయ రాజకీయాలు, నదుల అనుసంధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రాలు వేరు కావచ్చు, కానీ మా అందరి అభిమతం ఒకటే. భారతదేశం, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలు బాగుండాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఏదైనా సాధ్యమేనని చెబుతూ, గోదావరి-కావేరి నదుల అనుసంధానం త్వరలోనే జరుగుతుందని ప్రకటించారు. "దుర్గమ్మ తల్లి సాక్షిగా, మన విజయవాడ నుంచే గోదావరి, కృష్ణమ్మ తల్లులు కలుస్తాయి. ఈ మహత్కార్యాన్ని నెరవేర్చగల ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ" అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గోదావరి, కృష్ణ, పెన్నా, తుంగభద్ర, కావేరి నదులు అనుసంధానమై నాలుగు రాష్ట్రాలు సస్యశ్యామలం అవుతాయని వివరించారు.వేదిక కింద ఉన్న యువతను, వారి ఉత్సాహాన్ని చూస్తుంటే భారతదేశ భవిష్యత్తుపై తనకు సంపూర్ణ విశ్వాసం కలుగుతోందని చంద్రబాబు అన్నారు. "టెక్నాలజీ, నాలెడ్జ్‌తో భారత యువత ప్రపంచంలో ఏదైనా సాధించగలదు. మీ ఉత్సాహం చూశాక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నంబర్ వన్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టెక్నాలజీ, నాలెడ్జ్‌కు ఆధ్యాత్మికతను జోడించి ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని, విజయవాడ ఉత్సవాలు వంటి కార్యక్రమాలు ఆ ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపుతాయని తెలిపారు. అనంతరం, వెండితెరపై కోట్లాది మంది అభిమానాన్ని చూరగొని, ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను ప్రసంగించవలసిందిగా చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు.

**విజయవాడ ఉత్సవ్ 2.0.. వేదికపై మెరిసిన చంద్రబాబు, విజయ్**

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య స్నేహ సంబంధాలకు ప్రతీకగా నిలిచే అరుదైన దృశ్యం విజయవాడలో ఆవిష్కృతమైంది. ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్ 2.0 (దసరా ఉత్సవాలు) వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఒకే వేదికను పంచుకున్నారు. మంగళవారం సాయంత్రం విజయవాడలోని పున్నమి ఘాట్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం విజయ్‌కు, చంద్రబాబు ఘన స్వాగతం పలికారు.ఈ వేడుకలకు ముందు ఇరువురు ముఖ్యమంత్రులు ప్రత్యేకంగా సమావేశమై కీలక అంశాలపై చర్చించారు. దశాబ్దాలుగా రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సంబంధాలను బలోపేతం చేసే దిశగా ఈ భేటీ సాగింది. ముఖ్యంగా, తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా తమిళనాడుకు కృష్ణా జలాల సరఫరా కొనసాగింపు, ప్రతిష్ఠాత్మకమైన గోదావరి-కృష్ణా-కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టుపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా చర్చించుకున్నట్లు తెలిసింది.అంతకుముందు, విజయవాడ పర్యటనకు వచ్చిన సీఎం విజయ్, ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు, విజయ్ ఇద్దరూ ఒకే కాన్వాయ్‌లో పున్నమి ఘాట్‌కు చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దారి పొడవునా అభిమానులు, ప్రజలు వారికి నీరాజనాలు పలికారు.కృష్ణా నదీ తీరాన ఏర్పాటు చేసిన వేదికపై ఇరువురు నేతలు ఆసీనులై సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వం తరఫున చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్‌ను సత్కరించారు. ఈ పర్యటన కేవలం సాంస్కృతిక వేడుకలకే పరిమితం కాకుండా, రెండు పొరుగు రాష్ట్రాల మధ్య సహకారానికి, జల వివాదాల పరిష్కారానికి మార్గం సుగమం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఏపీలో స్థానిక ఎన్నికలకు నేడు షెడ్యూల్ విడుదల

ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమమైంది. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) షెడ్యూల్‌ను ఖరారు చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా బుధవారం ఉదయం 11:30 గంటలకు విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి, పూర్తి షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేయనున్నారు. దీంతో రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొంది.మొత్తం మూడు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నట్టు తెలుస్తోంది. తొలి విడతలో పట్టణ స్థానిక సంస్థలైన మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను కూడా బుధవారమే విడుదల చేసే అవకాశాలున్నాయి. రెండో విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత మూడో విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎస్ఈసీ ప్రణాళిక సిద్ధం చేసినట్టు సమాచారం.

ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని జిల్లాల నుంచి గెజిట్ నోటిఫికేషన్లు ఇప్పటికే ఎన్నికల సంఘానికి చేరాయి. దీంతో షెడ్యూల్ విడుదలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధవారం ఉదయం 11.30 గంటలకు విజయవాడ ఎం.జీ. రోడ్డులోని నూతన హెచ్ఓడీ భవనంలో ఉన్న రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో కమిషనర్ పునేఠా ఈ వివరాలను మీడియాకు వెల్లడించనున్నారు. ఈ మేరకు ఎస్ఈసీ కార్యదర్శి మీడియాకు ఆహ్వానం పంపారు.

## స్టార్‌లింక్‌కు అనుమతులు ఆపండి: కేంద్రానికి ఆరెస్సెస్ అనుబంధ సంస్థ విజ్ఞప్తి

ప్రముఖ పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్‌కు చెందిన 'స్టార్‌లింక్' శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలకు భారత్‌లో అనుమతులు మంజూరు చేయవద్దని, ఇందుకు సంబంధించిన ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని ఆరెస్సెస్ అనుబంధ సంస్థ స్వదేశీ జాగరణ్ మంచ్ (ఎస్‌జేఎం) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అనుమతుల జాప్యంపై ఎలాన్ మస్క్ భారత ప్రభుత్వం, వ్యాపార వర్గాలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎస్‌జేఎం, ఇవి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలని ఆరోపించింది.ఈ అంశంపై స్వదేశీ జాగరణ్ మంచ్ జాతీయ కో-కన్వీనర్ అశ్వినీ మహాజన్ మాట్లాడుతూ, "భారత్‌లో అనుమతుల జాప్యంపై ఎలాన్ మస్క్ చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధ్యతారహితమైనవి. వాణిజ్య కార్యకలాపాల కోసం అనుమతులు కోరిన సంస్థ, ఆ ప్రక్రియ కొనసాగుతుండగానే ప్రభుత్వంపై, దేశీయ వ్యాపార వర్గాలపై విమర్శలు చేయడం సమంజసం కాదు. నిబంధనల ప్రకారం అనుమతులు పొందకుండా, ప్రత్యామ్నాయ మార్గాల్లో ఒత్తిడి పెంచే ప్రయత్నంగా ఇది కనిపిస్తోంది" అని విమర్శించారు."జాతీయ భద్రతకు సంబంధించిన అంశాల్లో ఏమాత్రం రాజీ పడకూడదు. ఉక్రెయిన్, ఇరాన్, రష్యా, చైనా, తైవాన్ వంటి పలు దేశాల్లో స్టార్‌లింక్ సేవలు ఇప్పటికే వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో, జాతీయ భద్రత దృష్ట్యా స్టార్‌లింక్‌ను నిరోధించే పూర్తి హక్కు భారత్‌కు ఉంది. మన నిర్ణయం అమెరికా వంటి వాణిజ్య భాగస్వాములకు సైతం ఒక స్పష్టమైన సందేశాన్ని పంపుతుంది" అని మహాజన్ పేర్కొన్నారు.ఒకవేళ జాతీయ భద్రత కారణాలతో స్టార్‌లింక్‌కు అనుమతులు నిరాకరిస్తే, స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రోత్సహించేందుకు గొప్ప అవకాశం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం మన సొంత సాంకేతికతతో ఇంటర్నెట్ సేవలను అందించవచ్చని సూచించారు. ప్రస్తుతం స్టార్‌లింక్ దరఖాస్తు ప్రభుత్వ పరిశీలనలో ఉన్న తరుణంలో, ఎస్‌జేఎం చేసిన ఈ విజ్ఞప్తి ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలిగా 'స్వాతిరెడ్డి' నియామకం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా 'స్వాతి రెడ్డి' (గౌతమి శ్వేత కోట) నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలుగుదేశం పార్టీకి గట్టి మద్దతుదారురాలిగా ఆమెకు గుర్తింపు ఉంది.గత ఎన్నికల ముందు 'స్వాతిరెడ్డి' సోషల్ మీడియా వేదికగా తీవ్రమైన వేధింపులను, ట్రోలింగ్‌ను ఎదుర్కొన్నారు. ఆ సమయంలో ఆమె టీడీపీకి మద్దతుగా తన గళాన్ని బలంగా వినిపించారు. ప్రతికూల పరిస్థితుల్లో, వేలాది మంది నుంచి ఆన్‌లైన్‌లో విమర్శలు ఎదురైనప్పటికీ ఆమె వెనకడుగు వేయకుండా పార్టీ వైఖరికి కట్టుబడి నిలిచారు.

ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో, కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని అధిష్ఠానం భావిస్తోంది. ఈ క్రమంలో 'స్వాతిరెడ్డి' సేవలను గుర్తించి, ఆమెకు మహిళా కమిషన్‌లో సభ్యురాలిగా కీలక బాధ్యతలు అప్పగించారు. ఆమె నియామకంపై టీడీపీ శ్రేణులు, మద్దతుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అమరావతి నుంచి ఈ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడ్డాయి.

**లోకేశ్ అన్న చెప్పింది ముమ్మాటికీ నిజం: స్వాతిరెడ్డి**

తన నియామకంపై స్వాతిరెడ్డి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. " నన్ను గుర్తించిన నా దేవుడు, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారికి, అలాగే నన్ను గుర్తించిన నా అన్న లోకేశ్ గారికి సదా ఋణపడి ఉంటాను. ఈ రోజు మీరు నాకు ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీరు నా మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. "కార్యకర్తే అధినేత" అని లోకేశ్ అన్న చెప్పిన మాటలు ముమ్మాటికీ నిజం. కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు నా పార్టీ తెలుగుదేశం కోసం కష్టపడుతూనే ఉంటాను" అంటూ ట్వీట్ చేశారు.

## ఆమ్రపాలి క్యాడర్ వివాదం.. హైకోర్టులో తీర్పు రిజర్వ్

సీనియర్ ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి తన క్యాడర్ కేటాయింపు వివాదంపై దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ ముగిసింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. దీంతో ఆమె క్యాడర్ కేటాయింపుపై నెలకొన్న ఉత్కంఠ కొనసాగుతోంది.

రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆమ్రపాలిని ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయించింది. అయితే, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమ్రపాలి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన క్యాట్, ఆమెను ఏపీకి కేటాయిస్తూ జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయడంతో పాటు, తెలంగాణ క్యాడర్‌కు కేటాయించాలని ఆదేశాలు జారీ చేసింది.అయితే, క్యాట్ వెలువరించిన ఈ తీర్పుపై తెలంగాణ హైకోర్టు గతంలో స్టే విధించింది.

దీంతో క్యాట్ ఆదేశాల అమలు నిలిచిపోయింది. హైకోర్టు ఇచ్చిన ఈ స్టే ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమ్రపాలి ఉన్నత న్యాయస్థానంలోనే మరో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. హైకోర్టు వెలువరించే తుది తీర్పుతో ఆమ్రపాలి క్యాడర్ కేటాయింపు వ్యవహారంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఏపీ స్థానిక సమరం: కూటమిలో సీట్ల సర్దుబాటుపై తీవ్ర కసరత్తు..

- మొదటి పేజి తరువాయి

అక్టోబర్ 14న ఎన్నికల షెడ్యూల్ వెలువడవచ్చన్న అంచనాల నేపథ్యంలో, ఆ లోపే పంపకాలను పూర్తి చేసి ఐక్యంగా బరిలోకి దిగాలని కూటమి భావిస్తోంది.ఈ క్రమంలో భాగంగా నేడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. రెండు రోజుల్లో వీరి మధ్య ఇది రెండో దఫా చర్చలు కావడం గమనార్హం. అయితే, బీజేపీతో చర్చలను కొలిక్కితెచ్చే ముందు, జనసేనకు కేటాయించాల్సిన సీట్లపై ఒక స్పష్టతకు రావాలని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యూహంలో భాగంగానే ఆయన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడుతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం, పల్లా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు నేరుగా జనసేన కార్యాలయానికి వెళ్లి ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో జనసేన తరఫున మంత్రి నాదెండ్ల మనోహర్, వంశీకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.తాజా సమాచారం ప్రకారం, మంగళవారం రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో టీడీపీ, జనసేన నేతలు మరోసారి భేటీ కానున్నారు. ఈ సమావేశంలోనే సీట్ల సర్దుబాటుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యమైన నగరపాలక సంస్థల మేయర్ అభ్యర్థుల ఎంపికపైనా ఈ భేటీలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జనసేన, బీజేపీలు తమ బలాబలాల ఆధారంగా ఆశిస్తున్న స్థానాల జాబితాను చంద్రబాబుకు అందజేశాయి. పార్టీల గెలుపు అవకాశాలను బట్టి సీట్ల కేటాయింపు ఉంటుందని కూటమి వర్గాలు చెబుతున్నాయి.

గత వారం కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్ మధ్య సీట్ల పంపకాలు, ఎన్నికల వ్యూహాలు, క్షేత్రస్థాయిలో సమన్వయం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి.ఈ చర్చల నేపథ్యంలో, అక్టోబర్ 11న పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కూటమి ఏర్పాటు, విజయం కోసం జనసేన, జనసైనికులు ఎన్నో త్యాగాలు చేశారని, ఆ త్యాగాలకు గుర్తింపుగా మిత్రధర్మాన్ని అనుసరించి స్థానిక సంస్థల్లో తమకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. "2024 ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడాం. ఇప్పుడు జరగబోయే స్థానిక ఎన్నికలు జనసైనికుల భవిష్యత్తుకు భరోసా ఇస్తాయని ఆశిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.

2014లో కూడా జనసైనికులు త్యాగాలు చేశారని పవన్ తెలిపారు. "2014లో కూటమికి మద్దతుగా నిలిచినప్పుడు ఒక్క జనసైనికుడు కూడా పదవి ఆశించలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని నిస్వార్థంగా పనిచేశారు. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి పార్టీ కోసం, కూటమి కోసం ఎన్నో త్యాగాలు చేశారు" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల ద్వారా, స్థానిక ఎన్నికల్లో తమ పార్టీ శ్రేణులకు న్యాయం జరగాలనే సంకేతాన్ని పవన్ బలంగా పంపారు. దీంతో సర్దుబాటు ప్రక్రియలో జనసేన డిమాండ్లకు ఎలాంటి ప్రాధాన్యం లభిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## లడఖ్ పేర్లపై చైనా అక్కసు.. గట్టిగా బుద్ధి చెప్పిన భారత్

లడఖ్‌లోని 28 వ్యూహాత్మక ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా పేర్లు ఖరారు చేయడంపై చైనా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చర్య చట్టవిరుద్ధమని చైనా ఆరోపించగా, భారత్ అత్యంత ఘాటుగా స్పందించింది. లడఖ్ భారత్‌లో విడదీయరాని అంతర్భాగమని, చైనా ఆరోపణలు ఈ వాస్తవాన్ని మార్చలేవని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, లడఖ్ యంత్రాంగంతో సంప్రదింపులు జరిపిన అనంతరం ఈ నిర్ణయం తీసుకుంది. శిఖరాలు, కనుమలు, జలవనరులతో సహా మొత్తం 28 ప్రదేశాలకు ప్రామాణిక పేర్లను నిర్ణయించి, వాటిని సర్వే ఆఫ్ ఇండియా అధికారిక మ్యాప్‌లో చేర్చనున్నారు. దీనివల్ల ఆయా ప్రాంతాలకు సంబంధించి స్పష్టమైన గుర్తింపు, అవగాహన పెరుగుతుందని విదేశాంగ శాఖ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.తన భౌగోళిక రికార్డులను పటిష్ఠం చేసుకునేందుకే భారత్ ఈ చర్యలు చేపట్టింది. దీనిపై చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ స్పందిస్తూ, భారత్ ఏకపక్షంగా ఏర్పాటు చేసిన 'కేంద్రపాలిత ప్రాంతం లడఖ్'ను తాము ఎన్నడూ గుర్తించలేదని వ్యాఖ్యానించారు. "భారత్ ప్రకటిం చిన ప్రామాణిక పేర్లను మేము వ్యతిరేకిస్తున్నాం. ఈ చర్య చట్టవిరుద్ధం, చెల్ల దు. చైనా-భారత్ సరిహద్దులోని పశ్చిమ సెక్టార్‌లోని ఆ ప్రాంతాలు ఎల్లప్పు డూ చైనా భూభాగాలే" అని ఆమె వాదించారు.చైనా వాదనలను భారత్ తీవ్రంగా ఖండించింది. "కేంద్రపాలిత ప్రాంతమైన లడఖ్ భారత్‌లో విడదీ యరాని అంతర్భాగం. ఈ సుస్థిర వాస్తవాన్ని చైనా ఎంతగా వ్యతిరేకించినా మార్చలేదు" అని విదేశాంగ శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది.

## కేంద్ర మంత్రి పదవికి డాక్టర్ ఎల్. మురుగన్ రాజీనామా

- మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ప్రధాని మోడీకి రాజీనామా లేఖను పంపించారు. అలాగే రాజ్యసభ సభ్యత్వానికి కూడా మురుగన్ రిజైన్ చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మంగళవారం (అక్టోబర్ 13) ఈ విషయాన్ని ఆయన ప్రకటించారు. 2029 లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులో బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి పూర్తిగా సమయం కేటాయించాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు.

తమిళనాడులో బీజేపీ విజయం కోసం క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో కలిసి మళ్లీ పని చేస్తానని తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ మాతకు, తమిళనాడుకు సేవ చేయడం నా జీవితంలో లభించిన గొప్ప గౌరవమని మురుగన్ పేర్కొన్నారు. అతి సామాన్య కుటుంబంలో పుట్టి కేంద్ర మంత్రివర్గంలో పనిచేయడం నా జీవితంలో లభించిన గొప్ప అదృష్టమన్నారు.

**మురుగన్ పొలిటికల్ కెరీర్:**

మోడీ 3.0 కేబినెట్?లో డాక్టర్ ఎల్. మురుగన్ సమాచార, ప్రసార శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ సహాయ మంత్రిగా కూడా పనిచేశారు. ఆయన మధ్యప్రదేశ్ నుండి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. 2017 నుంచి 2020 వరకు జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. బీజేపీ తమిళనాడు యూనిట్ అధ్యక్షుడిగా కూడా మురుగన్ సేవలందించారు.

మరోసారి కేబినెట్ విస్తరణ ప్రచారంకేంద్ర మంత్రి మురుగన్ రాజీనామాతో కేంద్ర కేబినెట్ విస్తరణ ప్రచారం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రధాని మోడీ తన కేబినెట్?ను పునర్వ్యవస్థీకరించనున్నట్లు గత కొన్ని రోజులుగా ఢిల్లీ రాజకీయాల్లో జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. దేశంలో జెన్ జెడ్ నిరసనలు, 2029 పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొత్త కేబినెట్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. యువతకు మరింత చేరువయ్యేందుకు పలువురు సీనియర్లను పక్కన పెట్టి కేబినెట్?లోకి యువ నాయకులను తీసుకోనున్నట్లు టాక్ నడుస్తోంది.

## హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్ రాయవరపు శ్రీనివాసరావు మృతి కి పలువురు సంతాపం.



**గోకవరం పెన్ పవర్ అక్టోబర్ 13:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, విద్యావేత్త గోకవరం ప్రభుత్వ సామాజిక హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్, టీడీపీ మండల బీసీ సెల్ నాయకుడు రాయవరపు శ్రీనివాసరావు కన్నుమూశారు. ఆయన మృతి మండలం లోని పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.పార్టీకి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ టీడీపీ శ్రేణులు పార్టీ జెండాతో ఘనంగా నివాళులర్పించాయి. ఆయన మరణ వార్త విన్న స్థానిక జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జగ్గంపేటలో జరగవలసిన నియోజవర్గ మండల బీసీ కమిటీ సమావేశం వాయిదా వేసుకున్నారు.ఆయన మృతి పార్టీకి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. రాజకీయ రంగంతో పాటు విద్యారంగంలోనూ, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్గా ఆయన నిర్వహించిన బాధ్యతలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.రాయవరపు శ్రీనివాసరావు మృతి పట్ల పలువురు టీడీపీ నాయకులు జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు బత్తుల సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి, మండల టౌన్ కన్వీనర్ పైలా శ్రీనివాసరావు, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మండిగ గంగాధర్,బీసీ సెల్ నాయకులు పాలడి శ్రీనివాసరావు, యాళ్ళ శేషు ఇతర నాయకులు, కార్యకర్తలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.




## గంగాభవన్ నగర్ శ్రీశ్రీశ్రీ దేవి అమ్మవారి నవరాత్రుల మహోత్సవం





**గోకవరం పెన్ పవర్ అక్టోబర్ 13:-** గోకవరం మండలం రంప ఎర్రం పాలెం గ్రామంలోని గంగాభవాని నగర్ ముఖద్వారం వద్ద వెలిసిన శ్రీశ్రీశ్రీ దేవి అమ్మవారి గంగాభవాని నగర్ నవరాత్రుల మహోత్సవం అత్యంత వైభవంగా మూడో రోజు కొనసాగింది. భక్తి శ్రద్ధలతో ప్రతిరోజు అమ్మవారిని ఒక దివ్య రూపంలో తయారుచేసి భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాటు చేస్తారు అదేవిధంగా సాయంత్రం వేళలో ఊరంతా అమ్మవారి ప్రతిమను మరియు వివిధ వేషధారణలతో పలువురు తయారుచేసి మంగళ వాయిద్యాలతో ఊరేగింపు చేపడతారు. శ్రీ శ్రీ దేవి అమ్మవారి తొమ్మిది రోజులు తొమ్మిది అవతారాలతో అమ్మవారిని వేసదారానాతో ఊరేగించడానికి మూడవరోజు అన్నపూర్ణాదేవి, లక్ష్మీదేవి,, శివుడు అవుతారాలతో ఊరేగించడం జరిగింది ఈ ఊరేగింపులో ఊరి ఆడపడుచులు గ్రామ యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు కమిటీ సభ్యులు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల మార్గదర్శకాల అమలుపై కలెక్టర్ సమీక్ష





### ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, అక్టోబర్ 13:**స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు, మున్సిపల్ వార్డు సభ్యుల రిజర్వేషన్ల ఖరారుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. రిజర్వేషన్ల ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ, గతంలో అనుసరించిన విధానాలు, ప్రస్తుత గణాంకాలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

అమరావతి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు 28 మంది జిల్లా కలెక్టర్లతో స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుంచి పాల్గొని, జిల్లాలో రిజర్వేషన్ల ప్రక్రియపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలో మండల పరిషత్లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలతో పాటు మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లకు సంబంధించిన వివరాలను పరిశీలించి, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. గతంలో ఖరారు చేసిన రిజర్వేషన్లు, ప్రస్తుత నిబంధనల మేరకు సరిచూడాల్సిన గణాంకాలను పరిశీలించి, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాల్లో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రిజర్వేషన్ల ప్రక్రియను జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్ పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ సజావుగా సాగేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్, సహాయ కలెక్టర్ కె. ఆదిత్య శర్మ, కొవ్వూరు ఆర్డీఓ కె. ఆనందరావు, జిల్లా పంచాయతీ అధికారి వి.శాంతామణి, సంబంధిత శాఖల అధికారులు, ఆర్ ఎం సి సెక్రటరీ శైలజవల్లి, మున్సిపల్ కమిషనర్ కొవ్వూరు గ్రంధి సందీప్, నిడదవోలు తోట కృష్ణవేణి, మండపేట టీవీ రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వసన్నద్ధంగా ఉండాలి





- ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా నిర్వహణకు సిద్ధంగా ఉండాలి
- ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతానికి పెద్దపీట
- జిల్లాలో 2,600 బ్యాలెట్ బాక్సులు అవసరమని ప్రాథమిక అంచనా
- పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి
- ఎన్నికల ఏర్పాట్లపై ఒక రోజులో నివేదికలు సమర్పించాలి
- పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,అక్టోబర్ 13:**స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ ఎప్పుడు వెలువడినా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతం పాటించడంతో పాటు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా అమలు చేయాలని స్పష్టం చేశారు.మంగళవారం సాయంత్రం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో జిల్లాలోని 12 మండలాలకు చెందిన ఎన్నికల అధికారులు, ఏఈఆర్వోలు, ఈఆర్వోలు, బీఎల్వోలు, వివిధ శాఖల అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, జడ్పీ సీఈవో కిషోర్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి జి. భాస్కర్, డోమా ప్రాజెక్టు డైరెక్టర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. రిజర్వేషన్ల ఖరారు, వార్డుల విభజన, ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు నుంచి ఎన్నికల నిర్వహణ వరకు ప్రతి దశలోనూ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. ఎన్నికల విధుల్లో అధికారులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని, ఏ రాజకీయ పార్టీకి లేదా అభ్యర్థికి అనుకూలంగా వ్యవహరించరాదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.

### 2,600 బ్యాలెట్ బాక్సులు అవసరం

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రిజర్వు బ్యాలెట్ బాక్సులతో కలిపి సుమారు 2,600 బ్యాలెట్ బాక్సులు అవసరమవుతాయని ప్రాథమికంగా అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సంఖ్యను క్షేత్రస్థాయిలో మరోసారి ధ్రువీకరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్యస్థ, పెద్ద బ్యాలెట్ బాక్సుల అవసరాన్ని పోలింగ్ కేంద్రాల వారీగా గుర్తించి, వాటి లభ్యతపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. మండల రెవెన్యూ అధికారులు, ఎన్నికల అధికారులు పరస్పర సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు.

### ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులు ఉండాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధారణ ఎన్నికల కంటే పోలింగ్ కేంద్రాల సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సౌకర్యాల కొరత ఉన్న కేంద్రాలను గుర్తించి ఎన్నికలకు ముందుగానే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

### రిజర్వేషన్ల ఖరారులో నిబంధనలు పాటించాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల కేటాయింపును జనాభా ప్రాతిపదికన, అమలులో ఉన్న ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎస్టీ రిజర్వేషన్ల కేటాయింపులో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా చూడాలన్నారు. గత ఎన్నికల్లో అమలైన రిజర్వేషన్లు, ప్రస్తుత ఎన్నికలకు సంబంధించిన రొటేషన్ విధానాన్ని సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. గత ఎన్నికల రికార్డులు, జనాభా వివరాలను ధ్రువీకరించిన తర్వాతే రిజర్వేషన్ల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు.

### శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా

ఎన్నికల సమయంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించి సమస్యలను ముందుగానే గుర్తించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన రూట్లు, జోన్లు, వాహనాలు, పోలింగ్ సిబ్బంది, ఇతర ఏర్పాట్లపై సమగ్ర నివేదికలను ఒక రోజులో సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల విధులకు నియమించిన నోడల్ అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి జడ్పీ సీఈవో సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టాలని, రిటర్నింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బందికి విధులు, బాధ్యతలపై ముందస్తుగా స్పష్టమైన సూచనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో చిన్నపాటి పొరపాట్లకు కూడా తావులేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ అహ్మద్ షరీఫ్, డీఆర్డీఏ పీడీ దాసరి రత్నాకరరావు, డీడీవో మహేశ్వరరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, పీహెచ్ఓ నరేంద్ర కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్, డీఎల్పీవో ఎర్రంశెట్టి రాజు, జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, డీఎంహెచ్ఓ పి. సరిత, ఐసీడీఎస్ పీడీ కె. ఉమా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, రవికుమార్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎన్నికల అధికారులు, బీఎల్వోలు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎస్డీ ఓటర్ల జాబితా పరిశీలన పక్కాగా చేపట్టాలి

- నోటీసుల జారీ, విచారణ ప్రక్రియలో 100 శాతం పురోగతి
- జిల్లాలో 16,182 నోటీసులకు సంబంధించి విచారణ పూర్తి
- అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు తొలగిపోకుండా చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ అక్టోబర్ 13:**ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ఏఎస్డీ (గైర్హాజరు, వలస వెళ్లిన, మరణించిన) ఓటర్ల జాబితా పరిశీలనను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చేపట్టాలని పోలవరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితాలో పారదర్శకత, కచ్చితత్వాన్ని పాటించడంతో పాటు అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు తొలగిపోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.జిల్లాలో చేపట్టిన ఏఎస్డీ ఓటర్ల జాబితా పరిశీలనలో భాగంగా రాజవొమ్మంగి మండలం దూసరిపాము పోలింగ్ కేంద్రం (పీఎస్--81) పరిధిలో ఓటర్ల వివరాల ధ్రువీకరణ ప్రక్రియను నిర్వహించారు.

### 399 పోలింగ్ కేంద్రాల్లో నోటీసుల విచారణ పూర్తి

పోలవరం జిల్లాలోని 11 మండలాల పరిధిలో ఉన్న 399 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 16,182 నోటీసుల జారీ, విచారణ ప్రక్రియ అక్టోబర్ 13 నాటికి వంద శాతం పూర్తయినట్లు కలెక్టర్ వెల్లడించారు. నోటీసుల జారీలో ఎలాంటి పెండింగ్ లేకుండా సంబంధిత ఓటర్లకు నోటీసులు అందజేసి, విచారణ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు.రంపచోడవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో 2,912 నోటీసులు, చింతూరు డివిజన్ పరిధిలో 13,270 నోటీసులకు సంబంధించి విచారణ పూర్తయిందని వివరించారు.

### 8,303 కేసుల్లో భౌతిక దస్త్రాల పరిశీలన

జిల్లా ఎన్నికల అధికారి (డీఈఓ) లాగిన్ ద్వారా చేపట్టే ధ్రువీకరణ ప్రక్రియలో భాగంగా జిల్లావ్యాప్తంగా 8,303 కేసులకు సంబంధించిన భౌతిక దస్త్రాల పరిశీలన నమోదైనట్లు కలెక్టర్ తెలిపారు. వీటిలో రంపచోడవరం డివిజన్ పరిధిలో 1,165 కేసులు, చింతూరు డివిజన్






పరిధిలో 7,138 కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. మిగిలిన కేసులకు సంబంధించి ధ్రువీకరణ, డేటా నమోదు ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

### అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలగకూడదు

ఓటర్ల జాబితా స్వచ్ఛతను కాపాడటమే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. సరైన ఆధారాలు, సంబంధిత రికార్డుల ధ్రువీకరణ లేకుండా ఓటర్ల జాబితాలో మార్పులు చేపట్టరాదని ఆదేశించారు.ప్రత్యేకించి అర్హులైన ఓటర్ల పేర్లు పొరపాటున తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి కేసును ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిశీలించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతం పాటిస్తూ పెండింగ్లో ఉన్న ధ్రువీకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కె. దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఆధ్యాత్మిక శోభతో విజయదుర్గమ్మ నవరాత్రి వేడుకలు.







రాత్రి కూచిపూడి, జానపద నృత్యాలతో అలరించిన కళాకారులు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. అక్టోబర్ 13.** తాడేపల్లిగూడెం మండలంలోని ఆరుగొలను గ్రామంలో కొలువుదీరిన విజయదుర్గ అమ్మవారి ఆలయం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. నవరాత్రుల రెండో రోజైన సోమవారం అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వేదమాతగా, జ్ఞానప్రదాయినిగా పూజలందుకునే గాయత్రీదేవి రూపంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఆధ్యాత్మికానందంలో మునిగిపోయారు. ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణలు, పూజలు, భక్తుల సందడితో పులకించిపోయింది. రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవాలకు మరింత శోభను చేకూర్చాయి. తణుకుకు చెందిన షణ్ముఖి యశస్విని కామ్య శిష్య బృందం, సంస్కృతి డాన్స్ అకాడమీ కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి, జానపద నృత్యాలు భక్తులను విశేషంగా అలరించాయి. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళావైభవాన్ని ప్రతిబింబించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. భక్తి, కళల సమ్మేళనంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక కళావేదికగా మారింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షాలు తమ కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. భక్తిశ్రద్ధలతో సాగుతున్న ఈ ఉత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపుతున్నాయి. ఆలయ నిర్వాహకులు, గ్రామ మాజీ సర్పంచ్ నూకల బుల్లియ్య, నూకల ధనకృష్ణ సోదరుల ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలను 35 సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.
ఏటా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను కొనసాగిస్తూ, గ్రామంలో ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తుండటం విశేషం.

## గూడెం పురపాలక సంఘం నికి ఈ-ఆటోల ప్రారంభోత్సవం





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. అక్టోబర్ 13.** తాడేపల్లిగూడెం పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో ఈ-ఆటోల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించరు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ౘ ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ఈ-ఆటోలను ప్రారంభించారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడం, ఇంటింటి నుంచి చెత్త సేకరణను సులభతరం చేయడం, చెత్తను సక్రమంగా తరలించడం వంటి లక్ష్యాలతో ఈ-ఆటోలు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. వీటి ద్వారా మున్సిపల్ వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టి, వీధులు, రహదారులు, నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వీలవుతుంది. ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందిస్తూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని, రోడ్లపై మరియు కాలువల్లో చెత్త వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారులు, పారిశుధ్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ పట్టణంలో నిరంతర పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. "పరిశుభ్రమైన తాడేపల్లిగూడెం -- ఆరోగ్యకరమైన తాడేపల్లిగూడెం" లక్ష్యంతో పర్యావరణ పరిరక్షణకు, ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ పట్టణాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వ దుర్గేశ్వరి అమ్మవారిని పసుపు కొమ్ములు, గాజులు తోగౌరీ దేవిగా అలంకరణ.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. అక్టోబర్ 13.**
దేవి నవరాత్రుల సందర్భంగా ..
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ గారి ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం పట్టణంలో... 17వ వార్డు, విశ్వ దుర్గేశ్వరి పేటలో శ్రీ విశ్వ దుర్గేశ్వరి అమ్మవారిఆలయం నందు మూడవ రోజు
శ్రీ విశ్వ దుర్గేశ్వరి అమ్మవారిని గౌరీ దేవిగా తీర్చిదిద్దారు అమ్మవారి ఆలయాన్ని ..
ఎంతో సుందరంగా పసుపు కొమ్ములు దండలుగా కట్టి ఆలయం మొత్తాన్ని అలంకరించి గాజులు, రైకలు,చీరలతో అలంకరించి, నవ దుర్గలను నెలకొల్పి.. ఎంతో సుందరంగా అలంకరించి.. వచ్చిన భక్తులందరికీ అమ్మవారు.. దేదీప్యమానంగా, కనులు విందు చేసే విధంగా.. అమ్మవారు దర్శనమిస్తున్నారు...
ఇంత చక్కగా భక్తులు దర్శించుకునే విధంగా ఆలయ కమిటీ సభ్యులు ఆలయం మొత్తాన్ని, గర్భగుడిని, ఉత్సవ విగ్రహం మండపాన్ని, ఎంతో అందంగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. ఈ రోజు పీటల మీద కూర్చున్న దంపతులు బొబ్బిలి నాగరాజు శ్రీమతి పద్మావతి దంపతులచే
ప్రత్యేక పూజ కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు
ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, భవానీలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. ఈరోజు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## నేడు రంపచోడవరంలో ఎన్డీఏ కూటమి నేతల సమన్వయ సమావేశం



### పాల్గొననున్న ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ అక్టోబర్ 13:** రంపచోడవరంలో బుధవారం ఎన్డీఏ కూటమి నేతల సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. స్థానిక ఆర్‌పీ ఫంక్షన్ హాలులో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఈ సమావేశంలో రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పాల్గొంటారని పేర్కొంది. ఈ సమావేశానికి తెలుగుదేశం, జనసేన, బీజేపీ మండల అధ్యక్షులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు, ప్రజాప్రతినిధులు, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరింది.

## శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠంలో శరన్నవరాత్రి వేడుకల్లో 3 రోజు చంద్రఘంటాదేవిగా దర్శనం.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. అక్టోబరు 13.** వీరంపాలెం శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠంలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకల్లో మూడవరోజు అమ్మవారు చంద్రఘంటాదేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి మాట్లాడుతూ చంద్రఘంటాదేవి ధైర్యానికి ప్రతికని అమ్మవారిని అర్చిస్తే ఎటువంటి పరిస్థితులనైనా అవలీలగా దాటగలిగే ధైర్యం కలుగుతుందన్నారు. చంద్రుడు గంటాకృతిలో అమ్మవారి లో కొలువై ఉంటారు అని ఘంటానాదంతో అమ్మవారికి చేసేటువంటి సేవ విశేష సత్ఫలితాన్ని ఇస్తుందని ఎటువంటి పరాజయ స్థితిని అయినా విజయం గా మార్చగలిగే శక్తి అమ్మవారు లో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష అర్చనలు పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ గణపతి ,నారసింహ, రుద్ర, చండీ, ప్రత్యంగిరా హోమాలను విశేషంగా నిర్వహించారు. భక్తుల విశేష సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పట్టణంలో రూ.33 కోట్లతో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. అక్టోబర్ 13.** తాడేపల్లిగూడెం పట్టణ పురపాలక సంఘం పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ పథకం కింద మంజూరు చేసిన రూ. 33 కోట్ల నిధులతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ౘ ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 12వ, 14వ, 23వ, 32వ, 33వ వార్డుల్లో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, పట్టణంలో రహదారుల అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల రాకపోకలకు సౌకర్యవంతమైన రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మునిసిపాల్ కమిషనర్, స్థానిక నాయకులు, కూటమి నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.
తాడేపల్లిగూడెం పట్టణ అభివృద్ధి -- మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం. బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.

## విపత్తుల ప్రమాదాన్ని ఇంటి నుంచే తగ్గించాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 13:** విపత్తుల ప్రమాదాన్ని తగ్గించడం ఇంటి నుంచే ప్రారంభం కావాలని,విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే ధైర్యం ఇంటి నుంచే మొదలవుతుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.ఎస్. రాజు అన్నారు.
అంతర్జాతీయ విపత్తుల ప్రమాద తగ్గింపు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.ఎస్. రాజు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ, విపత్తుల వల్ల కలిగే ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించడానికి ముందస్తు సంసిద్ధత ముఖ్యమని తెలిపారు. అత్యవసర సమాచార వ్యవస్థలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు, అగ్నిప్రమాదాలు వంటి విపత్తులను ముందుగా చెప్పలేమని, ప్రతి ఒక్కరూ ప్రణాళికాబద్ధంగా, సమయస్ఫూర్తితో వ్యవహరించాలని కోరారు.
కళాశాల, ఆసుపత్రి పరిధిలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక భద్రతా వ్యవస్థలపై అవగాహన ఉండాలన్నారు. అగ్నిమాపక భద్రతాధికారి ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ప్రతి నెలా శిక్షణ నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. వి.వి. దుర్గాప్రసాద్,అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సూర్యారావు,
అసోసియేట్ ప్రొఫెసర్ డా. సీతారామరాజు,
అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సురేంద్ర బాబు
అసోసియేట్ ప్రొఫెసర్ డా. పరాంకుశం, ప్రొఫెసర్ డా. శ్రీనివాసరెడ్డి ప్రొఫెసర్ డా. శారద, డా. ప్రశాంత్ కుమార్ .
కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, వైద్య విద్యార్థులు, పరిశీలకులు, భద్రతా సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ పీఠంపై నారాయణపురం, ఉంగుటూరు మహిళల గురి!

* తెదేపా, భాజపా నుంచి ఆశావహులు.. కూటమిలోనే పోటీ రసవత్తరం





**పెన్ పవర్ ఉంగుటూరు అక్టోబర్ 13** జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి జనరల్ మహిళకు కేటాయించడంతో ఉంగుటూరు మండలంలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. నారాయణపురానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శరణాల మాలతీరాణి, ఉంగుటూరు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాతూరి విజయ్‌కుమార్ భార్య రత్నాష పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. కూటమి పొత్తుల్లో భాగంగా ఈ పదవిని ఏ పార్టీకి కేటాయిస్తారన్న అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

**భాజపా నుంచి మాలతీరాణి ప్రయత్నాలు**

నారాయణపురానికి చెందిన శరణాల మాలతీరాణి గతంలో ఎంపీటీసీ సభ్యురాలిగా పనిచేశారు. 2001లో ఉమ్మడి జిల్లాలోని నారాయణపురం-1 ఎంపీటీసీ స్థానానికి భాజపా తరఫున పోటీ చేసి విజయం సాధించారు. ప్రస్తుతం ఆమె ఉంగుటూరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్‌గా కొనసాగుతున్నారు. గతంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆమెకు రాజకీయంగా, సామాజికంగా ఉన్న పరిచయాలు కలిసి వస్తాయని అనుచరులు భావిస్తున్నారు. జడ్పీ ఛైర్మన్ పదవిని ఆశిస్తూ ఆమె తరఫున ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం.

**తెదేపా నుంచి రత్నాష పేరు**

మరోవైపు తెదేపా నుంచి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాతూరి విజయ్‌కుమార్ భార్య రత్నాష పేరు తెరపైకి వచ్చింది. ఆమెను రంగంలోకి దింపే అవకాశాలున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారిగా చెబుతుండటంతో పోటీపై ఆసక్తి నెలకొంది.

**కూటమి నిర్ణయంపైనే ఉత్కంఠ**

జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి కోసం తెదేపా, భాజపా వర్గాల నుంచి ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే కూటమి పొత్తుల్లో భాగంగా సీటు ఎవరికి కేటాయిస్తారు? అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తారు? అన్నది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. పార్టీ నాయకత్వాల నిర్ణయం వెలువడిన తర్వాతే రాజకీయ పరిణామాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమిదే విజయం



* 850 మందికి రూ.7.02 కోట్ల సీఎంఆర్‌ఎఫ్ సాయం
* ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 13:** రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమకు భరోసా అని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. నగరంలో కూటమి సమష్టిగా పనిచేస్తోందని, రానున్న ఎన్నికల్లో ప్రజల మద్దతుతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక తిలక్ రోడ్డులోని రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలో గత రెండేళ్లలో సుమారు రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పుష్కరాల అభివృద్ధి పనులకు సుమారు రూ.250 కోట్లు, డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళనకు నిధులు కేటాయించి, దశాబ్దాల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. హైటెక్ బస్‌స్టాండ్ వద్ద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం రూ. 8 కోట్లతో పనులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. పెద్దాపురంలోని వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ అందుబాటులోకి వచ్చిన తర్వాత నగర చెత్త నిర్వహణ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఎస్సీ బాలుర, బాలికల హాస్టళ్ల అభివృద్ధి, రూ. 5 కోట్లతో ఎస్టీ బాలబాలికల వసతి గృహాల్లో డార్మేంటరి నిర్మాణాల కోసం శంఖుస్థాపన చేశామన్నారు. రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ స్థానాల్లో బీసీలకు 35 శాతం కేటాయింపులు జరిగాయన్నారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌లోని 72 వార్డుల్లో కూటమి పార్టీల మధ్య సమన్వయంతో వెళ్తామని చెప్పారు. సీట్ల సర్దుబాటులో త్యాగాలు చేసిన నాయకులకు తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తామని తెలిపారు. కూటమి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

**సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.7 కోట్లకు పైగా సాయం**

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నియోజకవర్గంలో ఇప్పటివరకు 850 మందికి రూ.7,02,36,336 ఆర్థిక సాయం అందించినట్లు ఎమ్మెల్యే వాసు వెల్లడించారు. తాజాగా 29 చెక్కులు, రెండు లెటర్స్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసీలు) కలిపి రూ.24,23,557 పంపిణీ చేసినట్లు తెలిపారు. మరో 139 మంది దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, అర్హులకు సాయం అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మీడియా సమావేశంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, పార్టీ నాయకులు కాశీ నవీన్ కుమార్, ఉప్పులూరి జానకి రామయ్య, అప్పరి, కంటిపూడి రాజేంద్రప్రసాద్, బుడ్డి గ రవి, కడలి రామకృష్ణ, కురుమిల్లి విజయ శేఖర్, మజ్జి మణికంఠ, నందివాడ దినేష్, చాపల చిన్న రాజు, ముసిని బాబు రావు, కొమ్మ రమేష్, కానేటి ప్రభు, కానేటి కృపామణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ సౌర విద్యుత్‌ను చేరువ చేయాలి



* పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజల్లో అవగాహన పెంచాలి
* విద్యుత్ బిల్లుల తగ్గింపుతో పాటు భవిష్యత్ అవసరాలకు సౌర విద్యుత్ కీలకం
* జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, అక్టోబర్ 13:** ప్రతి ఇంటికీ సౌర విద్యుత్‌ను చేరువ చేసి, విద్యుత్ వినియోగదారులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్: ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులకు సూచించారు. మంగళవారం రాజమహేంద్రవరంలోని పుష్కర్ ఘాట్ వద్ద నిర్వహించిన సేవా సేతు అభియాన్ -- పీఎం సూర్యఘర్ అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలు, వినియోగదారులకు అందుబాటులో ఉన్న రాయితీలు, రుణ సదుపాయాలు, దరఖాస్తు విధానం, సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు ప్రక్రియపై ప్రజలకు వివరించారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, పీఎం సూర్యఘర్ పథకాన్ని మరింత ఎక్కువ మంది వినియోగదారులకు చేరువ చేయాలని పేర్కొన్నారు. సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు అవసరమైన కిలోవాట్ల సామర్థ్యం, ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణ సదుపాయాలు, ప్రస్తుత విద్యుత్ బిల్లులు, సోలార్ ఏర్పాటు అనంతరం కలిగే పొదుపు వంటి అంశాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు చేసిన పెట్టుబడిపై దీర్ఘకాలంలో లభించే ప్రయోజనాలను ఉదాహరణలతో తెలియజేస్తే ప్రజలు పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ముందుకు వస్తారని తెలిపారు. భవిష్యత్తులో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను సమర్థంగా ఎదుర్కోవడానికి సౌర విద్యుత్ ఉత్పత్తి ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఎండ తీవ్రత, ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్ వినియోగం ఒక్కసారిగా పెరిగినప్పుడు సరఫరాపై ఒత్తిడి ఏర్పడే అవకాశముందని తెలిపారు. గృహాలపై రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ప్రోత్సహించడం ద్వారా సంప్రదాయ విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు దోహదపడుతుందని వివరించారు. సౌర విద్యుత్ వినియోగం పెరగడం వల్ల విద్యుత్ పంపిణీ సంస్థల సేవలపై వినియోగదారుల్లో నమ్మకం పెరుగుతుందని, నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్య సాధనకు కూడా తోడ్పడుతుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో మనమూ సౌర విద్యుత్ వినియోగాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సోలార్ వ్యవస్థల వల్ల విద్యుత్ పంపిణీ సంస్థల ఆదాయం తగ్గుతుందనే అపోహలను తొలగించి, పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో సౌర విద్యుత్ పోషించే పాత్రను ప్రజలకు వివరించాలని సూచించారు. అధికారులు ముందుగా తమ ఇళ్లలో పీఎం సూర్యఘర్ పథకం లేదా వర్తించే నిబంధనల ప్రకారం వర్చువల్ నెట్ మీటరింగ్ ద్వారా సౌర విద్యుత్ సదుపాయాన్ని ఏర్పాటు చేసుకుని, తమ అనుభవాలను ఇతరులతో పంచుకోవాలని తెలిపారు. తద్వారా ప్రజల్లో విశ్వాసం పెరిగి, విద్యుత్ బిల్లుల తగ్గింపుతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ కె. తిలక్ కుమార్ మాట్లాడుతూ, పీఎం సూర్యఘర్ పథకం ద్వారా గృహ వినియోగదారులు తమ ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకుని సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. పథకానికి సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ, సబ్సిడీ వివరాలు, రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు, నెట్ మీటరింగ్ విధానం తదితర అంశాలపై వినియోగదారులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తామని పేర్కొన్నారు. అర్హులైన వినియోగదారులు అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకుని, ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సోలార్ విద్యుత్ వినియోగం పెరిగితే గృహాల విద్యుత్ వ్యయం తగ్గడంతో పాటు పర్యావరణహిత ఇంధన వనరుల వినియోగం విస్తరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ అధికారులు, ఏపిఈపిడిసిఎల్ సిజిఎం/పి అండ్ ఎంఎం ఎస్.విజయ్ ప్రతాప్, తూర్పుగోదావరి ఎస్ ఈ కె తిలక్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఎం రవికుమార్, ఎన్ నారాయణ అప్పారావు, జెపిబి నటరాజన్, టి వెంకట శివరామకృష్ణ, ఇతర అధికారులు, ఉద్యోగులు, బ్యాంకు అధికారులు, సోలార్ వెండర్లు, సంబంధిత శాఖల ప్రతినిధులు, పథకం అమలుకు సంబంధించిన సిబ్బంది, స్థానిక ప్రజలు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆత్మవిశ్వాసానికి ప్రభుత్వ అండ



* స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి
* రూ.10.16 లక్షలతో 10 మూడు చక్రాల స్కూటీల పంపిణీ
* దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం
* దివ్యాంగుల సంఘం ఏర్పాటుకు ముందుకు రావాలి
* పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ అక్టోబర్ 13:** దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ స్వయం ఆధారిత జీవనం కొనసాగించేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పేర్కొన్నారు. దివ్యాంగులు తమలోని ప్రతిభను గుర్తించి, ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా అధిగమిస్తూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.
మంగళవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో అంతర్జాతీయ సంకేత భాషా దినోత్సవం, అంతర్జాతీయ బధిరుల వారోత్సవాలను పురస్కరించుకుని దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటీల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ జి. నారాయణస్వామి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా మూడు చక్రాల స్కూటీలు దివ్యాంగుల రోజువారీ ప్రయాణాలతో పాటు విద్య, ఉపాధి, ఇతర అవసరాలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. దివ్యాంగులు తమ శారీరక పరిమితులను అధిగమించి ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

**రూ.10.16 లక్షలతో 10 స్కూటీల పంపిణీ**

జిల్లాలో తీవ్ర వైకల్యం కలిగిన అర్హులైన దివ్యాంగులను గుర్తించి రూ.10 లక్షల 16 వేల వ్యయంతో సమకూర్చిన 10 మూడు చక్రాల స్కూటీలను కలెక్టర్ దినేష్ కుమార్, రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణస్వామి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం జెండా ఊపి స్కూటీలను ప్రారంభించారు. ఈ వాహనాల ద్వారా దివ్యాంగులకు రవాణా ఇబ్బందులు తగ్గడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

**దివ్యాంగుల సంఘం ఏర్పాటుకు చర్యలు**

పోలవరం జిల్లాలోని దివ్యాంగులందరూ ఒక సంఘంగా ఏర్పడి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. సంఘం ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ద్వారా స్థలం కేటాయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

**దివ్యాంగుల పట్ల వివక్ష చూపొద్దు**

సమాజంలో దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. వినికిడి లోపం ఉన్నవారు సంకేత భాష ద్వారా తమ భావాలను ఇతరులకు వ్యక్తపరచగలుగుతారని తెలిపారు. దివ్యాంగుల పట్ల వివక్ష చూపకుండా వారిని గౌరవిస్తూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి దివ్యాంగుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట: నారాయణస్వామి**

రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ జి. నారాయణస్వామి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల్లో అర్హులైన దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, స్కూటీలు, వినికిడి యంత్రాలు, కృత్రిమ అవయవాలు తదితర సహాయక పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన రుణాల మంజూరుపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మైనార్టీ బోర్డు డైరెక్టర్ షేక్ సుభాని, దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె. కవిత, స్థానిక నాయకులు పెంటపాటి మోహన్, అడబాల బాపిరాజు, వై. నిరంజనీ దేవి, కారం శేషాయమ్మ, దివ్యాంగులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక నిర్మూకులు, బాల్యవివాహాలపై నిఘా పెట్టండి సి డి పి ఓ సంధ్యారాణి.

**గోకవరం పెన్ పవర్ అక్టోబర్ 13:-** అంగన్వాడీలు కేవలం సెంట్రల్ కి పరిమితం కాకుండా బాల కార్మికులు మరియు బాల్యవివాహాలు నిర్మూలంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి సమాజంలో మార్పు తీసుకురావాలని కోరుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సంధ్యారాణి అన్నారు.కొరుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని గోకవరం మండలంలో మంగళవారం రంప ఎర్రం పాలెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. సిడిపిఓ సంధ్యారాణి మండల వ్యాప్తంగా పలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ కేవలం రికార్డులకే పరిమితం కాకుండా సామాజిక అంశాలపై కూడా దృష్టి సారిస్తు అంగన్వాడీ కార్యకర్తలకు కీలక దిశానిర్దేశం చేశారు.ఏఒక్క చిన్నారి కూడా అంగన్వాడీకి, స్కూల్ కు రాకుండా ఇంటి వద్ద ఉండకూడదు.డ్రాప్ అవుట్ అయిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి చదువుకు నేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడైనా పిల్లలతో పనులు చేయించడం, బాల కార్మిక వ్యవస్థ కనిపిస్తే వెంటనే తమ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. బాలల హక్కుల పరిరక్షణలో అంగన్వాడీ కార్యకర్తదే కీలక పాత్ర అని గుర్తు చేశారు.మండలంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు నిఘా పెట్టాలని,18 ఏళ్లలోపు బాలికలకు వివాహాలు జరిగితే వెంటనే తెలియజేయాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. దీనితో పాటు కేంద్రాల్లో పోషకాహారం నాణ్యత, పరిశుభ్రత, ప్రీ-స్కూల్



విద్యపై కూడా ఆమె సమీక్షించారు.సిడిపిఓ సంధ్య రాణి విస్తృత తనిఖీలు, సామాజిక స్పృహతో కూడిన సూచనలతో గోకవరం మండలంలో అంగన్వాడీ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, ఉత్తమ ఫలితాలు వస్తాయని స్థానికులు, తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నారాయణపురంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**విద్యుత్ దీపాల వెలుగుల్లో కనకదుర్గమ్మ ఆలయం.. భక్తులతో సందడి**



**పెన్ పవర్ ఉంగుటూరు అక్టోబర్ 13:** ఉంగుటూరు: మండలంలోని నారాయణపురం జాతీయ రహదారి సమీపాన ఏలూరు కాలువ గట్టున వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారి ఆలయ గోపురం, ప్రాంగణంతో పాటు ఏలూరు కాలువ వంతెన, టూరింగు పేట అండర్‌పాస్ మార్గాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. రాత్రివేళ విద్యుత్ దీపాల వెలుగుల్లో ఆలయ పరిసరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.ఆలయ నిర్వాహకుడు ఊక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్థులు, భక్తుల సహకారంతో ప్రతి ఏటా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఏర్పాటు చేసిన ప్రత్యేక విద్యుత్ అలంకరణలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరిస్తున్నారు.అదేవిధంగా ఉంగుటూరులోని భద్రకాళీ ఆలయం, చల్లాలమ్మ దేవస్థానాల్లోనూ దసరా పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి.

## ఇంజినీరింగ్, సైన్స్ కోర్సులతో ఉజ్వల భవిష్యత్

- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి
- ఏపీ నిట్ డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డాక్టర్ సందీప్





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. అక్టోబర్ 13 :**ఇంజినీరింగ్, సైన్స్ కోర్సులను అభ్యసించడం ద్వారా విద్యార్థులకు విస్తృతమైన ఉపాధి, పరిశోధన అవకాశాలు లభిస్తాయని ఏపీ నిట్ డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డాక్టర్ వి.సందీప్ తెలిపారు. విద్యార్థులు తమ ఆసక్తి, నైపుణ్యాలకు అనుగుణంగా లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత విద్యలో రాణించాలని సూచించారు. జవహర్ నవోదయ విద్యాలయానికి (పెదవేగి) చెందిన 55 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు మంగళవారం ఏపీ నిట్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో ఇంజినీరింగ్, సైన్స్ విద్యకు ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేశారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. నూతన ఆవిష్కరణలు, పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలని, అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ స్థాయి విద్యాసంస్థలను సందర్శించడం వల్ల విద్యార్థులకు ఉన్నత విద్యా విధానాలు, ప్రయోగశాలలు, పరిశోధనలపై ప్రత్యక్ష అవగాహన కలుగుతుందని,
ఇటువంటి పర్యటనలు విద్యార్థుల ఆలోచనా పరిధిని విస్తృతం చేసేందుకు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. అనంతరం విద్యార్థులు నిట్ ప్రాంగణంలోని ఇండోర్ స్టేడియం, ప్రయోగశాలలు, గ్రంథాలయం, వర్క్‌షాప్‌లను సందర్శించారు. అక్కడి సౌకర్యాలను పరిశీలించడంతోపాటు వివిధ యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రావు, కుమారి, శ్రీకాంత్, జలజ, దక్షిత తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలకు ఆర్టీసీ ముందస్తు ఏర్పాట్లు

**పుష్కర్ నగర్లను పరిశీలించిన ఆర్టీసీ జేఎండీ ఎం. శివప్రసాద్**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 13:**రాబోయే 2027 గోదావరి పుష్కరాలకు ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టాలని ఏపీఎస్ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. శివప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాజమహేంద్రవరం డిపోను సందర్శించిన ఆయన, బస్‌స్టేషన్‌లో ప్రయాణికులకు అందుబాటులో ఉన్న తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే సదుపాయాలు తదితర మౌలిక వసతులను పరిశీలించి, ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్‌ను సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. గ్యారేజీలోని విభాగాలను తనిఖీ చేసి, బస్సుల నిర్వహణ, పని విధానాలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. గ్యారేజీ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని, ఖాళీ ప్రదేశాల్లో మరిన్ని మొక్కలు నాటాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను అడిగి తెలుసుకుని సమీక్షించారు. ఇందులో భాగంగా ఆటోనగర్, కేశవ్ ఎమర్జెన్సీ ఆసుపత్రి, కాతేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న మూడు పుష్కర్ నగర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహిళా ప్రయాణికులతో మాట్లాడి స్త్రీ శక్తి పథకం అమలుపై అభిప్రాయాలను ,దివ్యాంగ ప్రయాణికులకు అమలవుతున్న దివ్యాంగ శక్తి పథకం గురించి కూడా వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కార్గో విభాగాన్ని సందర్శించి పార్సిళ్ల బుకింగ్ సేవలు, వినియోగదారులకు సమస్యలు, సేవల నాణ్యతపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జేఎండీ మాట్లాడుతూ ప్రయాణికులే సంస్థ అభివృద్ధికి ప్రధాన ఆధారమని, ప్రతి ఉద్యోగి గౌరవంగా, మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. బస్‌స్టేషన్లను పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా ఉంచడంతో పాటు బస్సుల నిర్వహణపై , నాణ్యతను మెరుగుపరచాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జోన్-2 విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. విజయరత్నం, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అసిస్టెంట్ డైరెక్టర్ కె.ఎస్. వినోద్ కుమార్, తూర్పుగోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.యు.వి. మనోహర్, జోన్-2 డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ రవి శంకర్, జోన్-1 విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి ఐ.వి.వి.పి. దుర్గాప్రసాద్, తూర్పుగోదావరి జిల్లా చీఫ్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ వై. కాసులమ్మ, రాజమహేంద్రవరం, కొవ్వూరు, గోకవరం, నిడదవోలు డిపో మేనేజర్లు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, డిపో సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నగరపాలక కార్యాలయ ఆవరణలో మెప్మా క్యాంటీన్ ప్రారంభం




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 13:**మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి గౌరవంగా జీవించేలా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు నగరపాలక సంస్థ నిరంతరం కృషి చేస్తోందని అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన మెప్మా క్యాంటీన్ ను మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.కనకరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ మాట్లాడుతూ.. స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసామని తెలిపారు. ఒక క్యాంటీన్‌తో ప్రారంభమైన ఈ చిన్న ప్రయత్నం ఒక మహిళకు ఉపాధిని, ఒక కుటుంబానికి భరోసాను ఇవ్వడమే కాకుండా మహిళలకు స్ఫూర్తిగా నిలవనుందని చెప్పుకొచ్చారు. మహిళల ఆర్థిక సాధికారతను పెంపొందించడమే నగరపాలక సంస్థ రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. కనకరాజు మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాలలోని మహిళలు వ్యాపారాలు మెదలుపెట్టి, వ్యాపార:వేత్తలుగా ఎదగాలనే మంచి ఉద్దేశ్యముతో గౌరవ ముఖ్యమంత్రివర్యులు ప్రవేశపెట్టిన ఒక కుటుంబము - ఒక వ్యాపారవేత్త విజన్ లో భాగంగా మెప్మా స్వయం సహాయక సంఘ సభ్యురాలు సిహెచ్.ధనలక్ష్మి రూ 5 లక్షల బ్యాంకు ఋణంతో రాజరాజేశ్వరి మెప్మా క్యాంటీన్ యూనిట్ ఏర్పాటు చేసుకున్నట్లు వెల్లడించారు. మెప్మా మిషన్ డైరక్టర్ నిర్దేశించిన లక్ష్యాల మేరకు జిల్లాలో స్పెషల్ ప్రాజెక్ట్స్ క్రింద అరకు కాఫీ, చాయ్ రాస్తా, ఫిష్ బైట్ ల ఏర్పాటుకు ప్రముఖ సంస్థలతో చేసుకొనుట జరిగిందన్నారు. ఆయా సంస్థలతో మహిళా సంఘాలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి తద్వారా దరఖాస్తులు స్వీకరించటం జరుగుతుందని తెలిపారు. మెప్మా యూనిట్లు ఏర్పాటు చేసుకొనుటకు, మెప్మా పథక సంచాలకుల వారి కార్యాలయాన్ని గాని లేదా నగరపాలక సంస్థలో ఉన్న మెప్మా విభాగాన్ని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సెక్రటరీ శైలజవల్లి, ఎస్ఈ రీటా, ఎంహెచ్ఓ వినూత్న, ఈఈ మాధవి, సీఎంఎం రామలక్ష్మి, మేనేజర్ అబ్దుల్ మలిక్, టెక్నికల్ ఎక్స్ పర్ట్స్ ఫణికుమార్, శ్రీదేవి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# సేవే శ్వాసగా.12 ఏళ్లుగా అలుపెరగని సేవా ప్రయాణం కసిరెడ్డి శాంతి కుమారి







### రక్తదానంతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన రంప ఎర్రం పాలెం బిడ్డ

**గోకవరం పెన్ పవర్ అక్టోబర్ 13:-** మండలం లోని ఒక గ్రామం నుండి మొదలైన ఒక చిన్న ఆలోచన నేడు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. ఆ పేరే రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన కసిరెడ్డి శాంతి కుమారి. పాఠశాల విద్యాభ్యాసం నుండే శ్రమనే లక్ష్యం గా భావించి సేవా బాట పట్టిన ఈ యువతి గత 12 సంవత్సరాలుగా చేస్తున్న సేవలకు అనేక పురస్కారాలు వరించాయి. రేపు అక్టోబర్ 14 ఆమె పుట్టినరోజు సందర్భంగా 10 కసిరెడ్డి శాంతిని ఆదర్శంగా తీసుకోవాలని కోరుకుంటూ ప్రత్యేక కథనం.

**రక్తదానమే ఊపిరిగా**

ఏ టైంలో బ్లడ్ కావాలని అడిగినా ఎప్పుడూ కాదు అనకుండా తను రక్తదానం చేస్తూ, ఎంతోమందితో చేయిస్తూ గ్రామంలో "రక్తదాన సేవకురాలు"గా పేరు తెచ్చుకుంది. ఆకలి అన్నవాడికి అన్నం పెట్టి, ఆపదలో ఉన్నవారికి ధైర్యం చెప్పడం ఆమె నిత్యకృత్యం. అందుకు ప్రతిఫలంగా కాదు కాదు ప్రోత్సాహకంగా 2015లో జాతీయ స్థాయి అవార్డు అందుకున్నారు. చిన్నతనంలోనే సేవా గుణం అలవర్చుకున్నందుకు గాను గుంటూరుకు చెందిన 3 వి ఐ ఆర్ ఫౌండేషన్ ఆమెను గుర్తించి, కేంద్ర మంత్రి సుజాత చేతుల మీదుగా జాతీయ సేవా అవార్డును అందజేసింది. అప్పట్లో ఆమె డిగ్రీ 3వ సంవత్సరం చదువుతూనే ఈ సేవలు చేసింది.

**రాష్ట్ర స్థాయి పురస్కారం:**

ఇటీవల హైదరాబాద్ లో జరిగిన యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ చైర్మన్ బాలు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణలో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ చైర్మన్ బాలు, సి సి సజ్జనార్, ఐ పి ఎస్ అడిషనల్ డిజిపి, టి ఎస్ ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంపత్ కుమార్ వంటి ప్రముఖుల చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకుంది.

**శాంతి కుమారి ఆమె మాటల్లోనే :-**

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి. సమాజంలో ఉన్నందుకు ఆపదలో ఉన్నవారికి చేయందించడం మన బాధ్యత. నేటి యువతకు సర్వీస్ అంటే ఫ్యాషన్ గా మారాలి. అప్పుడే కొంచెం అయినా రక్త కొరతను నిర్మూలించవచ్చు అని శాంతి కుమారి తన అవార్డు అందుకున్న సందర్భంగా చెప్పిన మాటలు నేటి యువతకు స్ఫూర్తి. రక్తదానమే కాకుండా ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ పరిరక్షణ, పాఠశాల విద్యార్థులకు క్రాఫ్ట్ ట్రైనింగ్, మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇస్తూ మహిళా స్వావలంబనకు కృషి చేస్తోంది. భారత ప్రభుత్వానికి అనుబంధమైన నెహ్రూ యువ కేంద్రం ఆమెను తూర్పుగోదావరి జిల్లా సెంట్రల్ వాలంటీర్ గా నియమించింది కూడా.చిన్న వయసు లోనే ఇంత సేవ చేస్తూ గోకవరం మండలానికే మంచి పేరు తెస్తున్న కసిరెడ్డి శాంతి కుమారి నిజంగా నేటి సమాజానికి ఆదర్శం. ఆమెకు జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున, గోకవరం ప్రజల తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

( వార్త సేకరణ బత్తిన రామకృష్ణ )

## ఔషధ మొక్కల నానో నిర్మాణాలపై తిరుపతి రావుకు డాక్టరేట్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 13:**ఔషధ మొక్కల ఆధారంగా బైమెటాలిక్ నానో నిర్మాణాల తయారీ, వాటి లక్షణాలు, జీవవైద్య అనువర్తనాలపై విశేష పరిశోధన చేసిన పి. తిరుపతి రావుకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామచంద్ర ఆర్.కె. పర్యవేక్షణలో ఆయన ఈ పరిశోధనను పూర్తిచేశారు. ఔషధ మొక్కల సహాయంతో వెండి, రాగి, వెండి--ఇనుము బైమెటాలిక్ నానో నిర్మాణాలను పర్యావరణహిత పద్ధతుల్లో తయారుచేయడం, వాటి శాస్త్రీయ లక్షణాలను విశ్లేషించడం, వివిధ జీవవైద్య అనువర్తనాల్లో వాటి సామర్థ్యాన్ని అధ్యయనం చేయడం ఈ పరిశోధనలో ప్రధాన అంశాలు. నానోసైన్స్, మెటీరియల్ సైన్స్, బయోమెడికల్ పరిశోధనల సమన్వయానికి ఈ అధ్యయనం ప్రాధాన్యతను చాటిచెబుతోంది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం, కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు, సిబ్బంది డా. పి. తిరుపతి రావును అభినందించారు. నానోసైన్స్, మెటీరియల్ సైన్స్, జీవవైద్య పరిశోధన రంగాల్లో ఆయన భవిష్యత్తులో మరిన్ని నూతన ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# గంగవరంలో వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు







- అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారు
- ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించిన వేదపండితులు
- అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

**గంగవరం, అక్టోబర్ 13 (పెన్ పవర్):**దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని గంగవరంలోని శ్రీ రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన మంగళవారం శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకారంలో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఆలయ పురోహితులు శ్రీ వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, కుంకుమ పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణలు, మంగళహారతుల నడుమ ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అన్నపూర్ణాదేవి రూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తమ కుటుంబాలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

**అన్నపూర్ణాదేవి అలంకారానికి విశిష్ట ప్రాధాన్యం**

సకల జీవరాశులకు అన్నాన్ని ప్రసాదించే జగన్మాతగా అన్నపూర్ణాదేవిని భక్తులు ఆరాధిస్తారని ఆలయ పురోహితులు శ్రీ వెంకటేశ్వర శర్మ తెలిపారు. అన్నపూర్ణాదేవిని భక్తిశ్రద్ధలతో పూజించడం వల్ల కుటుంబాల్లో అన్నపానాదులకు లోటు లేకుండా సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల విశ్వాసమని పేర్కొన్నారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారిని వివిధ అలంకారాల్లో ఆరాధించడం ఆధ్యాత్మిక సంప్రదాయంలో భాగమని వివరించారు.

**ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి**

దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో గంగవరం పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. నవరాత్రి ఉత్సవాలను భక్తుల సహకారంతో విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ ఉత్సవాల్లో భాగస్వాములై ఆధ్యాత్మిక వాతావరణంలో అమ్మవారిని దర్శించుకోవాలని పిలుపునిచ్చారు.

## పెరటితోటల పెంపకం ను ప్రోత్సహించాలి.



**శంఖవరం పెన్ పవర్ అక్టోబర్ 13:-** పెరటితోటల పెంపకంతో ఆరోగ్య వంతమైన కూరగాయలను పొందవచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ ఎలియాజర్ సిబ్బందికి సూచించారు. శంఖవరంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది,ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రతీ రైతు పెరటి తోట వేసుకునే విధంగా రైతులకు దీని ప్రాముఖ్యత గూర్చి వివరించాలని తెలిపారు. వివిధ రకాల నమూనాలు, ఘన,ద్రవ జీవామృతాల ప్రాధాన్యత, బయోచార్ తయారీ మరియు ప్రాధాన్యత గూర్చి రైతులకు వివరించి, వారు పాటించే విధంగా చూడాలని తెలిపారు. వ్యవసాయ అధికారి పి గాంధీ, ఏ ఈ ఓ శ్రీనివాస్, వ్యవసాయ ఉద్యాన సహాయకులు, ప్రకృతి వ్యవసాయ ఎం టి రామరాజు, భ్రమరాంబ, సిబ్బంది పాల్గొంటూ.ద

## మండపం గ్రామం లో పోలింగ్ స్టేషన్ సందర్శించిన అన్నవరం ఎస్సై శ్రీ హరి బాబు.....





**శంఖవరం పెన్ పవర్ అక్టోబర్ 13:-** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గల మండపం గ్రామంలో రానున్న ఎలక్షన్ సందర్భంగా కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల ప్రకారం పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఏ బి జి తిలక్ మరియు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు పర్యవేక్షణలో అన్నవరం ఎస్సై శ్రీ హరి బాబు తన టీం తో శంకవరం మండలం లోని హైపర్ సెన్సిటివ్ గ్రామం అయిన మండపం గ్రామాన్ని సందర్శించి హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లను మరియు లొకేషన్స్ ను సందర్శించి అక్కడ ఎలక్షన్ ప్రశాంతంగా జరగడానికి ఎటువంటి గొడవలు జరగకుండా శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ఎలక్షన్ సజావుగా జరిగే విధంగా తగు సూచనలు సంబంధిత సచివాలయం సిబ్బందికి మరియు రెవెన్యూ సిబ్బందికి పోలీసు తగు సూచనలు చేసినారు.

## కాకినాడ రూరల్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

- రూ.35 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్ పెన్ పవర్ అక్టోబర్ 13:** కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని 50వ డివిజన్‌లో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి సుమారు రూ.35 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే శ్రీ పంతం నానాజీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో గత రెండేళ్లలో నియోజకవర్గంలో సుమారు రూ.1,150 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిది వార్డుల్లో సుమారు రూ.68 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా రహదారుల నిర్మాణం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే వైసీపీ నాయకులు కోర్టుల ద్వారా అభివృద్ధి పనులకు ఆటంకాలు కలిగించడం సరికాదని విమర్శించారు. ముఖ్యంగా సర్పవరం క్రికెట్ స్టేడియం పనులను అడ్డుకోవడం తగదని, ప్రజా శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకం కలిగించే విధానాలను మానుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిల్లి అనంతలక్ష్మి, పెంకె శ్రీనివాస్ బాబా,రంభాల వెంకటేశ్వరరావు,చప్పిడి వెంకటేశ్వరరావు,పితాని లీల,బోళ్ల కృష్ణమోహన్,మాసుమెను మంగ గంగయ్య, శిరంగు శ్రీనివాస్, తాటికాయల బుజ్జి,వెలిశెట్టి రాజేష్, మోహన్,చంటిబాబు, నూకల నారాయణరావు,నాగు,ఇంటి బుజ్జి, కాల శ్రీను,అడబాల రత్నప్రసాద్, గాయత్రి, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

తహసీల్దార్ కందుల కుశరాజుకు వినతి పత్రం అందించిన రేషన్ డీలర్లు



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 13:**రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కొత్తగా తీసుకొచ్చిన క్యూఆర్ కోడ్ విధానాన్ని రద్దు చేయాలని డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మంగళవారం మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు ఎస్ గోపాలకృష్ణ, కె జయరాజు, కె శివకుమార్ ఆధ్వర్యంలో వారంతా తహసీల్దార్ కందుల కుశరాజుకు ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా రేషన్ డీలర్ల కమిషన్‌ను ప్రస్తుతమున్న కిలోకు రూ.1 నుంచి రూ.3కు పెంచాలని వారు కోరారు. క్యూఆర్ కోడ్ విధానంతో డీలర్లపై ఆర్థిక, పనిభారం పెరిగి రేషన్ పంపిణీ ఆలస్యమవుతోందన్నారు. ముఖ్యంగా ఈ విధానం వల్ల మహిళా డీలర్లు పడుతున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని రేషన్ షాపులకు సివిల్ కేసుల కారణంగా బియ్యం సరఫరా నిలిచిపోవడం, నామినీలకు సంబంధించిన ఆథరైజేషన్లు పెండింగ్‌లో ఉండటం వంటి సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. వీటితో పాటు రేషన్ షాపులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. హెల్త్ కార్డుల స్థానంలో ఇ ఎస్ ఐ సౌకర్యంతో కూడిన వైద్య సదుపాయం కల్పించాలని, నెల, నెలా గౌరవ వేతనం అందజేయాలని కోరారు.

## కాకినాడ జిల్లా డ్వామా ప్రాజెక్టు అధికారిగా ఆర్. విజయరాజు బాధ్యతల స్వీకరణ



**కాకినాడ, పెన్ పవర్ అక్టోబర్ 13 :** కాకినాడ జిల్లా డ్వామా (జిల్లా నీటి యాజమాన్య సంస్థ) ప్రాజెక్టు అధికారిగా ఆర్. విజయరాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన తూర్పుగోదావరి జిల్లా డ్వామా కార్యాలయంలో విజిలెన్స్ అధికారిగా విధులు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా కాకినాడ జిల్లా ప్రాజెక్టు అధికారిగా నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం విజయరాజు కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## పోటీ చేసిన ప్రతి జనసేన నాయకుడిని,కూటమి నాయకులను గెలిపిస్తాం.

- కిర్లంపూడి జనసేన ఆత్మీయ సమావేశంలో తుమ్మలపల్లి రమేష్.

**కిర్లంపూడి, పెన్ పవర్,అక్టోబర్ 13:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి జనసేన నాయకుడితో పాటు, పొత్తులో భాగంగా కూటమి నాయకులను గెలిపించే బాధ్యత తీసుకుంటామని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. మండల కేంద్రమైన కిర్లంపూడి తోట గోపాలకృష్ణ కళ్యాణమండపంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై కిర్లంపూడి మండలం జనసైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ బలంగా ఉందని, పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జనసైనికులకు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల విజయానికి పార్టీ నాయకులు, జనసైనికులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా కూటమి పార్టీల అభ్యర్థులు పోటీ చేసే స్థానాల్లో జనసేన శ్రేణులు పూర్తి సహకారం అందిస్తూ, కూటమి సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.

ఈ సందర్భంగా కిర్లంపూడి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన జనసైనికులతో తుమ్మలపల్లి రమేష్ ప్రత్యేకంగా సమావేశమై ఆయా గ్రామాల్లో పార్టీ బలం, కూటమి పార్టీల మధ్య సమన్వయం, స్థానిక రాజకీయ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల వారీగా సమన్వయంతో ముందుకు సాగాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాకినాడ పార్లమెంట్ నిర్వహణ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గ సమన్వయకర్తలు, నిర్వహణదళ సభ్యులు, సపోర్టింగ్ సభ్యులు పాల్గొని సమావేశానికి తమ సూచనలు, సలహాలు అందించారు. మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గంధం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ నిర్వహణ దళ్ సభ్యులు మేబోబోయిన శ్రీను, జిల్లా సంయుక్త కార్యదర్శి సూరంపాలెం బాలు,సపోర్టింగ్ టీం సభ్యులు మండపాక శివ, స్థానిక సంస్థల కోఆర్డినేషన్ కమిటీ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు గవర సుధాకర్, చల్లా రాజ్యలక్ష్మి,ఐటీ కో ఆర్డినేటర్ అరినే రాజేష్,జనసేన పార్టీ నాయకులు చదలవాడ బాబి, దాడి



చినబుజ్జి,జోకా శ్రీను, గోకేడ రాజా, అసెంబ్లీ నియోజకవర్గ నిర్వహణదళ్ సభ్యులు మాదారపు వీరబాబు,కురుమల్ల నాగేశ్వరరావు, వేణుమ్ రాంబాబు, వాసిరెడ్డి శ్రీను,అరినే అంబికా,మహిపాలా గణేష్,మేడిబోయిన గంగాధర్,నాగబోయిన శివ, ఎల్ వి వి సత్యనారాయణ, పాఠంశెట్టి రమేష్, ఎలుబండి శివ, బాబీ,కుంచె రాజు, తుంగపల్లి గోవింద్, కాయల మణికంఠ,మడుగుల బాబ్జి, గోకేడ ప్రసాద్,బోండా నంది బాబు, చిక్కాల భగవాన్, అంకం ఓం, ఆకుల నవీన్,అంకం వీరబాబు,పప్పల సతీష్,జువ్వల సీను,మండలంలోని పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచకప్ జట్టులో కోహ్లీ, రోహిత్.. బీసీసీఐ రెండు కండిషన్లు

- ఆటగాళ్ల ఎంపికలో వయసు కంటే ఫిట్‌నెస్, ప్రదర్శనే ముఖ్యమన్న బీసీసీఐ అధ్యక్షుడు
- తుది నిర్ణయం సెలెక్టర్లు, కోచ్‌లదేనని స్పష్టీకరణ
- గిల్‌కు సీనియర్ల అనుభవం ఉపయోగపడుతుందన్న మన్హాస్
- బౌలింగ్ బాధ్యతల్లో బుమ్రా కీలకంగా మారగలడని వ్యాఖ్య
- ప్రపంచకప్ విజయానికి బౌలింగ్, ఫీల్డింగ్ కీలకమని కైఫ్ స్పష్టీకరణ



2027 వన్డే ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడతారా? వయసు మీద పడుతున్న నేపథ్యంలో ఈ ఇద్దరు సీనియర్ల ఎంపికపై కొంతకాలంగా చర్చ సాగుతోంది. అయితే, వయసు ఒక్కటే ఆటగాడి ఎంపికకు ప్రాతిపదిక కాకూడదని బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ స్పష్టం చేశారు. ఫిట్‌నెస్, ప్రదర్శనే కీలకమని పేర్కొన్నారు. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే.

**ఫిట్‌నెస్, ప్రదర్శనకే ప్రాధాన్యం**

ప్రపంచకప్ జట్టు ఎంపికపై బీసీసీఐ నేరుగా వ్యాఖ్యానించలేదని మన్హాస్ తెలిపారు. తుది నిర్ణయం సెలెక్టర్లు, కోచ్‌లదేనని చెప్పారు. అయితే, తన అభిప్రాయం ప్రకారం ఆటగాడి ఫిట్‌నెస్, మైదానంలో ప్రదర్శనే ఎంపికకు ప్రామాణికాలని స్పష్టం చేశారు. జట్టు కోసం ఆడుతూ విజయాలు అందించే సత్తా ఉంటే వయసును అడ్డంకిగా చూడకూడదని అభిప్రాయపడ్డారు.

**గిల్‌కు సీనియర్ల అండ**

వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు కోహ్లీ, రోహిత్, హార్దిక్ పాండ్యా వంటి అనుభవజ్ఞుల సహకారం ఎంతో ఉపయోగపడుతుందని మన్హాస్ అన్నారు. జస్‌ప్రీత్ బుమ్రా వంటి ఆటగాళ్లు బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహించగలరని పేర్కొన్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ బాధ్యతలను సమర్థంగా పంచుకోవడం జట్టుకు మేలు చేస్తుందని చెప్పారు. ఒత్తిడిలో కీలక సందర్భాల్లో సత్తా చాటిన ఆటగాళ్లు జట్టులో ఉండటం మంచి కలయిక అని అభిప్రాయపడ్డారు.

**బౌలింగ్, ఫీల్డింగే కీలకం: కైఫ్**

మాజీ భారత బ్యాటర్ మహమ్మద్ కైఫ్ సైతం ప్రపంచకప్‌పై తన అభిప్రాయాలను వెల్లడించారు. దక్షిణాఫ్రికాలో పిచ్‌లు గతంతో పోలిస్తే బ్యాటింగ్‌కు అనుకూలంగా మారాయని చెప్పారు. ఈ నేపథ్యంలో బౌలింగ్ విభాగం నాణ్యతే విజయాన్ని నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. భారత్ ప్రపంచకప్ గెలవాలంటే బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాలను పటిష్ఠం చేసుకోవాలని సూచించారు. కోహ్లీ, రోహిత్ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.

# ఆస్ట్రేలియా చేతిలో సౌతాఫ్రికా ఓటమి.. WTC ఫైనల్ రేసులో భారత్‌కు కలిసొచ్చే అంశాలివే!

దక్షిణాఫ్రికా పర్యటనను ఆస్ట్రేలియా జట్టు అద్భుత విజయంతో ప్రారంభించింది. డర్బన్ వేదికగా కింగ్స్‌మీడ్ మైదానంలో (2026 అక్టోబర్ 13, మంగళవారం) ముగిసిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. మాట్ రెన్‌షా సెంచరీతో పాటు హాఫ్ సెంచరీతో అదరగొట్టగా.. స్టార్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ ఏకంగా 6 వికెట్ల హాల్‌తో చెలరేగి సౌతాఫ్రికా పతనాన్ని శాసించాడు. ఈ విజయంతో ఆస్ట్రేలియా ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (WTC 2025-27) పట్టికలో తన అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.





**ఆస్ట్రేలియా విజయం భారత్‌కు కలిసొచ్చేనా?:**

డర్బన్ టెస్టులో సౌతాఫ్రికా ఓటమితో టీమిండియా శిబిరంలో కొంత ఊరట లభించింది. ప్రొటీస్ జట్టు ఓడిపోవడంతో వారి విజయాల శాతం (PCT) దెబ్బతిని 60 శాతానికి పడిపోయింది. సొంతగడ్డపై ప్రోటీస్ తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఎదురైన పరాజయంతో భారత్ కష్టాల్లో పడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఔజ ఫైనల్ రేసులో నిలవాలంటే టీమిండియాకు ప్రతీ మ్యాచ్ ఎంతో కీలకం కానుంది. చిన్న పొరపాటు జరిగినా ఫైనల్ వెళ్లే అవకాశాలు గల్లంతయ్యే ప్రమాదం ఉంది.

భారత్ ఆడే నెక్ట్స్ మ్యాచ్‌లు:

ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో టీమిండియా ఇంకా 7 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది.

**న్యూజిలాండ్‌తో వారి గడ్డపై 2 టెస్టులు**

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో స్వదేశంలో 5 టెస్టులు

కొలంబోలో మ్యాచ్‌ను డ్రా చేసుకున్న శుభ్?మన్ గిల్ నేతృత్వంలోని భారత్.. ఇకపై జరిగే ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధించడంపై దృష్టి పెట్టాలి.. ఒకవేళ ఇండియా తన తదుపరి సిరీస్‌లలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలపై విజయాలు సాధిస్తే.. డైరెక్టుగా టాప్-2లోకి దూసుకెళ్లే అవకాశం ఉంది.

ఆస్ట్రేలియా: ప్యాట్ కమ్మిన్స్ సేన 11 మ్యాచ్‌లలో 108 పాయింట్లతో, 81.82 శాతంతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

న్యూజిలాండ్: 72.22 శాతంతో రెండో స్థానంలో ఉంది.

భారత్: ప్రస్తుతం 51.52 శాతంతో ఐదో స్థానంలో ఉంది.

సౌతాఫ్రికా తాజా ఓటమితో 60 శాతానికి పడిపోయింది. సౌతాఫ్రికాకు ఆస్ట్రేలియాతో మరో 2 టెస్టులు, అలాగే బంగ్లాదేశ్, ఇంగ్లండ్‌లతో సిరీస్‌లు మిగిలి ఉన్నాయి. బంగ్లాదేశ్ కూడా రేసులో ఉండటంతో డబ్ల్యూటీసీ ఫైనల్ పోరు రసవత్తరంగా మారింది.

# ఉప్పల్‌లో ఇక ఫ్లాట్ పిచ్ కాదు: విండీస్‌ను ఢీ కొట్టేందుకు బిగ్ ప్లాన్: తిలక్ వర్మ కామెంట్స్ వైరల్

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం (ఉప్పల్) వేదికగా వెస్టిండీస్‌తో రేపు (అక్టోబర్ 14, 2026, బుధవారం) జరగనున్న నాలుగో టీ20 మ్యాచ్‌కు ముందు టీమిండియా స్టార్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్, లోకల్ బాయ్ తిలక్ వర్మ (ఆశ్రీఖని ఖుతీఖు) విలేకరుల సమావేశంలో మాట్లాడాడు. సొంతగడ్డపై మ్యాచ్ ఆడటం, పిచ్ పరిస్థితులు, తన బ్యాటింగ్ స్థానం, మూడో టీ20లో జరిగిన విచిత్రమైన రనౌట్ ఘటనపై తిలక్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు.





**పిచ్ ఎలా స్పందిస్తుందో చూడాలి:**

ఉప్పల్ గ్రౌండ్‌లో సాధారణంగా ఫ్లాట్ వికెట్ ఉంటుందని, అయితే ఈసారి పిచ్ స్వభావాన్ని మార్చారని ప్రచారం జరుగుతోందని తిలక్ వర్మ తెలిపాడు. కానీ ఈసారి పిచ్‌లో మార్పులు చేశామని చెబుతున్నారు. రేపటి మ్యాచ్‌లో పిచ్ ఎలా ప్రవర్తిస్తుందో చూడాల్సి ఉంది. ప్రస్తుతం మేం బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ఎంతో అగ్రెసివ్‌గా ఆడుతున్నాం.. నాకు, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డిలకు హైదరాబాద్ ఉప్పల్ మైదానంలో ఎన్నో (ఐపీఎల్ సన్‌రైజర్స్ అనుభవం) మ్యాచుల ఆడాం.. ఇది ఖచ్చితంగా మా టీమ్‌కు చాలా ప్లస్ అవుతుందని స్పష్టం చేశాడు.

**ఆ స్థానంలో బ్యాటింగ్ చేయాలని ఉంది:**

తన బ్యాటింగ్ పొజిషన్ గురించి తిలక్ వర్మ మరోసారి క్లారిటీ ఇచ్చాడు. నాకు వ్యక్తిగతంగా నెంబర్ 3 పొజిషన్‌లో బ్యాటింగ్ చేయడం చాలా ఇష్టం.. కానీ ప్రస్తుతం జట్టుకు మిడిల్ ఆర్డర్‌లో నా అవసరం ఉంది. అందుకే టీమ్ మేనేజ్‌మెంట్ ఆదేశాల మేరకు మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వస్తున్నాను అని తెలిపాడు.

**మూడో టీ20లో దురదృష్టకర రనౌట్:**

ఇండోర్‌లో జరిగిన మూడో టీ20లో తాను రనౌట్ అయిన తీరుపై తిలక్ వర్మ స్పందిస్తూ.. గత మ్యాచ్‌లో నేను అలా రనౌట్ అవ్వడం నిజంగా దురదృష్టకరం. నేను కొట్టిన షాట్ బౌండరీకి వెళ్లిపోయిందని అనుకున్నాను.. మైదానంలో ఉన్న హోర్డింగ్ ఫ్లాష్ కావడం వల్ల బాల్ ఫోర్ వెళ్ళిందేమో అని పొరబడ్డాను అని విచారం వ్యక్తం చేశాడు. ఈ అనుభవం నుంచి ఒక పాఠం నేర్చుకున్నాను. ఇక నుంచి ఆన్-ఫీల్డ్ అంపైర్ అధికారికంగా ఫోర్ (ఖీశీబతీ) సిగ్నల్ ఇచ్చే వరకు రన్ తీస్తూనే ఉంటాను అని నవ్వుతూ చెప్పుకొచ్చాడు.

**వెస్టిండీస్‌తో పోరుపై పర్ఫెక్ట్ ప్లానింగ్:**

ప్రత్యర్థి వెస్టిండీస్ జట్టు ప్రమాదకరమైనదని తిలక్ వర్మ వ్యాఖ్యానించాడు. టీ20 క్రికెట్‌లో విండీస్ చాలా బలమైన జట్టు.. వారి టీమ్‌లో చివరి ప్లేయర్ వరకు హార్డ్ హిట్టింగ్ చేయగల సామర్థ్యం ఉంది.. కాబట్టి కరేబియన్ జట్టుని తక్కువ అంచనా వేయకుండా పర్ఫెక్ట్ ప్లాన్‌తో మైదానంలోకి దిగుతామని పేర్కొన్నాడు.



కొత్త పోర్ట్రెయిట్‌లో రితికా నాయక్ సింపుల్ స్టైల్ అందరి మనసులను గెలుచుకుంటోంది

# తెలుగు ఇండస్ట్రీ లో ఈ జనరేషన్ 'టార్చ్ బేరర్లు వీళ్లే?



తెలుగు సినిమా ఇండస్ట్రీ కొత్త పుంతలు తొక్కుతూ ముందుకు సాగుతుంది. సినిమాలను తీయడం ఒక ఆర్ట్. అనుకున్నది అనుకున్నట్టుగా విజువలైజ్ చేసి విజయం సాధించిన దర్శకుడికి దక్కే గౌరవం ప్రత్యేకమైనది. ట్రెండ్ సెట్ చేసిన దర్శకుడిని అనుకరిస్తూ కొంతమంది డైరెక్టర్స్ అదే బాటలో నడుస్తుంటారు. ఒక రంగంలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ, ఫ్రెష్ థాట్ ని ముందుకు తీసుకెళ్లే వాళ్ళని 'టార్చ్ బేరర్' అంటారు...'అరవింద సమేత' మూవీలో చెప్పినట్టుగా ప్రతి 30 సంవత్సరాలకు ఒకసారి బతుకు తాలుకు ఆలోచనలు మారుతుంటాయి. అలాగే సినిమా ఇండస్ట్రీలో కొన్ని సంవత్సరాలకు ఒకసారి సినిమాలు తీసే దర్శకుల ఆలోచన శైలి మారుతుంది. అలాగే సినిమాలు చూసే ప్రేక్షకుడి దృష్టి మారుతుంది. డిఫరెంట్ సబ్జెక్టులతో వచ్చే మూవీస్ ని ప్రేక్షకులు ఆదరిస్తూ ఉంటారు. ప్రస్తుతం ఈ జనరేషన్ లో తెలుగు సినిమా ఇండస్ట్రీని ముందుకు తీసుకెళ్లే దర్శకులలో ముగ్గురుని 'టార్చ్ బేరర్లు' గా చెప్పుకోవచ్చు వాళ్ళెవరంటే.

**రాజమౌళి**

వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ ఎమోషనల్ సన్నివేశాలను ప్రేక్షకుల హృదయాలకు హత్తుకునేలా తెరక్కించడం లో రాజమౌళి సిద్ధహస్తుడు. విఎఫ్ఎక్స్ కి ప్రాధాన్యమున్న సినిమాలను తీయడం మనవల్ల కాదని భ్రమ పడిన వాళ్లందరికీ షాకిస్తూ హాలీవుడ్ ఇండస్ట్రీని మెప్పించేలా సినిమాలను తీసి సక్సెస్ లను సాధించాడు. సినిమా సినిమాకు తన పరిధిని విస్తరించుకుంటూ ప్రస్తుతం పాన్ వరల్డ్ స్థాయికి చేరుకున్నాడు. ఒకప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీని పక్క ఇండస్ట్రీ వాళ్లే పట్టించుకునే వారు కాదు. అలాంటిది ఇప్పుడు ప్రపంచ స్థాయి దర్శకులు సైతం మన గురించి మాట్లాడుకుంటున్నారు అంటే అది రాజమౌళి వల్లే సాధ్యమైంది...

**సుకుమార్**

మూస ధోరణిలో వెళ్తున్న సినిమాలకు స్వస్తి చెప్పి డిఫరెంట్ కథలను ట్రై చేసి, ప్రేక్షకుడి దృష్టి మార్చేసిన దర్శకుడు సుకుమార్...ఆడియన్స్ అభిరుచి కి అనుగుణంగా సినిమాలను చేస్తూ, కథల విషయంలో చాలా కేర్ తీసుకొని, స్క్రీన్ ప్లే ని అత్యుత్తమంగా ప్రజెంట్ చేశాడు. సుకుమార్ చేసిన ప్రయోగాలు కొన్ని విఫలమై ఉండొచ్చు. కానీ సినిమాను మాత్రం కొత్తగా ప్రజెంట్ చేయడంలో ఆయన ఎప్పుడు ఫెయిల్ అవ్వలేదు...

**సందీప్ రెడ్డి వంగ**

'అర్జున్ రెడ్డి' సినిమాతో ప్రేక్షకుడి ఆలోచన ధోరణిని మార్చేసిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా... బోల్డ్ కంటెంట్ తో సినిమాని చేసి నెక్ట్ లెవెల్ సక్సెస్ ను సాధించవచ్చని ప్రూవ్ చేశాడు... సినిమా మ్యూజిక్, నేపథ్య సంగీతం, సౌండ్ ఎఫెక్ట్స్ ను కొత్తగా ప్రజెంట్ చేసిన దర్శకుడు సందీప్... అర్జున్ రెడ్డి, అనిమల్ రెండు సినిమాలతో ప్రేక్షకుల దృష్టి కోణాన్ని మార్చేశాడు. హీరో అంటే రాముడు మంచి బాలుడు గా ఉండాలని అలా ఉంటేనే ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్మే వాళ్ల నమ్మకాన్ని పటాపంచలు చేశాడు. హీరో అంటే సాధారణ మనిషి మాత్రమే. ఆయనలో పాజిటివ్ లతో పాటు నెగెటివిటీస్ కూడా ఉంటాయని చూపించాడు. అందుకే సందీప్ సైతం టార్చ్ బేరర్ గా నిలిచాడు...

ఈ ముగ్గురు దర్శకులు హిట్ సినిమాలను ఇస్తూనే తర్వాతి తరంలో వచ్చే మేకర్స్ కి ధైర్యాన్ని ఇచ్చారు. అందుకే వీళ్లు నిజమైన 'టార్చ్ బేరర్లు' అయ్యారు...



సింపుల్ బ్లాక్ బ్రాలెట్ లుక్‌లో సోనం బజ్వా మెరుపులు

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965